# ఆర్టిఐ ఎక్స్‌ప్రెస్

తెలుగు జాతీయ దినపత్రిక






సంపుటి : 01 సంచిక : 282 ఎడిటర్: కొట్లపల్లి ఫౌజియా పేజిలు : 8, వెల రూ. 1, / బుధవారం - 14 - అక్టోబర్ - 2026





## నామినేటెడ్ పదవుల్లో ఉన్న వారికి గుడ్ న్యూస్..

### పదవీకాలం పెంచిన ఏపీ ప్రభుత్వం

- వివిధ కార్పొరేషన్లలో నామినేటెడ్ పదవుల కాలపరిమితి పొడిగింపు
- మరో రెండు నెలల పాటు పదవీకాలం పెంచుతూ ప్రభుత్వ ఉత్తర్వులు
- సంక్షేమం, అభివృద్ధి పనుల కొనసాగింపు కోసమే ఈ నిర్ణయం అన్న ప్రభుత్వం

## ఇంద్రకీలాద్రిపై తమిళనాడు సీఎం విజయ్.. కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు




- విజయవాడ ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మను దర్శించుకున్న సీఎం విజయ్
- ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన విజయ్
- ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికిన అర్చకులు

అమరావతి: తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ మంగళవారం విజయవాడలో పర్యటించారు. ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన ఆయన, ఇంద్రకీలాద్రిపై

# నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలకు రిజర్వేషన్లు ఖరారు

## 123 పట్టణ స్థానిక సంస్థల్లో బీసీలకు 41.. ఎస్సీలకు 16




- ★ ఎస్టీలకు 4 కేటాయింపు
- ★ మహిళలకు 50 శాతం సీట్లు
- ★ కర్నూలు, రాజమహేంద్రవరం కార్పొరేషన్లు ఎస్సీలకు; మంగళగిరి-తాడేపల్లి ఎస్టీకి
- ★ 50 శాతం స్థానాల్లో మహిళలే గద్దెనెక్కనున్నారు. నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాల్లో వార్డుల వారీ రిజర్వేషన్లు కూడా విడుదల
- ★ శ్రీకాకుళం, అనకాపల్లి జిల్లాల్లో మహిళలదే పైచేయి..

అమరావతి : నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాల ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. 17 నగరపాలక సంస్థల్లో మేయర్ పదవులను ఎస్టీ-1, ఎస్సీ-2, బీసీ-5, మహిళలు (జనరల్)-5, జనరల్ (అన్‌రిజర్వ్‌డ్)కు 4 కేటాయించారు. 106 పురపాలక సంఘాల్లో ఎస్టీ-3, ఎస్సీ-14, బీసీ-36, మహిళలు(జనరల్)-27, అన్ రిజర్వ్‌డ్‌కు 26 ఛైర్‌పర్సన్ పదవులు కేటాయిస్తూ సోమవారం పురపాలకశాఖ గెజిట్ విడుదల చేసింది. మొత్తం 123 నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాల్లో.. మిగతా 2 లో

## సీట్ల సర్దుబాటుపై చర్చలు.. పవన్ కల్యాణ్‌తో కూటమి నేతల భేటీ



అమరావతి: ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి సీట్ల సర్దుబాటుపై కూటమిలో చర్చలు కొనసాగుతున్నాయి. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో తెదేపా ముఖ్యనేతలు భేటీ అయ్యారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల రామానాయుడు, జనసేన తరఫున మంత్రి నాదెండ్ల మనోహర్, వంశీ కృష్ణ, చిల్లపల్లి శ్రీనివాస్ తదితరులు భేటీలో పాల్గొన్నారు. సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఆధ్వర్యంలో చర్చలు జరిపిన నేతలు.. ఏయే చోట్ల ఏ పార్టీ తరఫున అభ్యర్థులను బరిలోకి దించాలన్నదానిపై చర్చించారు. తాజాగా.. పవన్ కల్యాణ్‌తో ఆయా పార్టీల ముఖ్యనేతలు చర్చిస్తున్నారు.




## సింగరేణి కార్మికులకు దసరా ధమాకా..

### ఒక్కొక్కరికి రూ.1.53 లక్షల వరకు బోనస్!

కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5,500 చెల్లింపు

పర్మినెంట్ కార్మికులకు లాభాల్లో 34 శాతం వాటా

## మోదీపై వ్యాఖ్యలు.. పరువు నష్టం కేసులో

# రాహుల్‌కు సుప్రీంలో తాత్కాలిక ఊరట

### పరువునష్టం కేసు విచారణపై కింది కోర్టు విచారణపై స్టే

- మహారాష్ట్ర ప్రభుత్వం, ఫిర్యాదుదారుకు నోటీసులు
- నాలుగు వారాల్లో స్పందన తెలియజేయాలని ఆదేశం
- 2018 రాజస్థాన్ సభలో మోదీపై వ్యాఖ్యల నేపథ్యంలో కేసు





ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మిగతా 2 లో

## జంతర్‌మంతర్ బంద్.. రామ్‌లీలాలో గళం విప్పాలంటే రోజుకు రూ.1.21 లక్షలు!

### ఉచిత నిరసన ప్రాంతంలో 150 మందికే అనుమతి

- రామ్‌లీలా మైదాన్‌లో ఒక్కరోజు బుకింగ్‌కు రూ.1.21 లక్షల వరకు ఖర్చు
- ఈ ఏడాది డిసెంబరు 29, 30, 31 తేదీల్లోనే బుకింగ్ అవకాశం
- జంతర్ మంతర్ స్థానంలో మూడు కొత్త నిరసన వేదికలు
- మైదాన్ బుకింగ్‌కు ఢిల్లీ పోలీసుల నిరభ్యంతర పత్రం తప్పనిసరి



ఢిల్లీ: ఢిల్లీలో నిరసన ప్రదర్శనలకు వేదిక మారింది. గతంలో జంతర్ మంతర్ వద్ద ఆందోళనలు నిర్వహించే వారు ఇప్పుడు ప్రత్యామ్నాయ ప్రదేశాలను ఆశ్రయించాల్సి వస్తోంది. మిగతా 2 లో




## ఢిల్లీలో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతా?: కాంగ్రెస్‌పై కిషన్ రెడ్డి ఆగ్రహం

- ప్రజాస్వామ్య హక్కులపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందన్న కిషన్ రెడ్డి
- ఢిల్లీలో కాంగ్రెస్ నిరసనలను అడ్డుకోవడం లేదన్న కేంద్ర మంత్రి
- తెలంగాణలో బీజేపీ నేతలను గృహ నిర్బంధం చేస్తున్నారని ఆరోపణ

## ఓట్ల చోరీతో అధికారం

# నిలబెట్టుకునే పన్నాగం

### ఆయన్ని తొలగించడానికి మోదీ, షాలకు అభ్యంతరాలేంటి?

- సర్‌తో ఓట్లు చేర్చాల్సింది పోయి తొలగిస్తున్నారు...
- సీఈసీని ఎందుకు కాపాడుతున్నారు?
- సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నలు
- ఢిల్లీలో ర్యాలీకి ముందు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం
- మరో స్వాతంత్ర్య పోరాటం స్థాయిలో ఉద్యమించాలని దిశానిర్దేశం



హైదరాబాద్: భాజపా ఉనికి ఉన్న రాష్ట్రాల్లో సర్ ద్వారా ఓట్లను తొలగించి అధికారాన్ని కైవసం చేసుకుంది. బెంగాల్, బిహార్, హరియాణా, మహారాష్ట్రల్లో భాజపా ప్రభుత్వాలు ఏర్పాటవడమే ఇందుకు ఉదాహరణ. సర్ అమలు చేయని, భాజపా ఉనికి లేని రాష్ట్రాల్లోనే ఇతర పార్టీలు మిగతా 2 లో

## ఏజెన్సీలోని కానిస్టేబుల్ పోస్టుల్లో ఎస్టీలకు 75 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి: కవిత డిమాండ్




- ప్రభుత్వం జారీ చేసిన 2026 పోలీస్ నోటిఫికేషన్‌పై కవిత అభ్యంతరం
- ఈ నిర్ణయంతో గిరిజన యువత 400లకు పైగా పోస్టులు కోల్పోతారని ఆరోపణ
- సీఎం రేవంత్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి

హైదరాబాద్: తెలంగాణ ఏజెన్సీ ప్రాంతాల్లోని కానిస్టేబుల్ పోస్టుల్లో షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ)కు 75 శాతం రిజర్వేషన్లు

* RNI. APTEL/2018/76797
* RNI. APTEL/2019/15838
www.rtiexpressnews.com
ఆర్టీఐ RTI EXPRESS ఎక్స్ ప్రెస్ తెలుగుదిన/మాసపత్రిక



# సింగరేణి కార్మికులకు దసరా ధమాకా.. ఒక్కొక్కరికి రూ.1.53 లక్షల వరకు బోనస్!

హైదరాబాద్: దసరా పండుగ వేళ సింగరేణి కార్మికులకు తీపి కబురు అందింది. సంస్థలో పనిచేస్తున్న శాశ్వత కార్మికులతో పాటు కాంట్రాక్టు వారికీ బోనస్ ప్రకటించారు. కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5,500 చొప్పున చెల్లించనున్నారు. మరోవైపు సంస్థ నికర లాభాల్లో 34 శాతం వాటాను పర్మినెంట్ కార్మికులకు పంపిణీ చేయనున్నారు. దీంతో సింగరేణి కార్మికుల ఇళ్లలో పండుగ సందడి నెలకొంది. సింగరేణి సాధించిన నికర లాభాల్లో 34 శాతాన్ని పర్మినెంట్ కార్మికులకు బోనస్‌గా అందించాలని యాజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు అర్హులైన ప్రతి కార్మికుడికి గరిష్ఠంగా రూ.1,53,913 వరకు అందనుంది. పండుగకు ముందే ఈ మొత్తాన్ని కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు యాజమాన్యం వెల్లడించింది. గతేడాది తరహాలోనే ఈసారి కూడా కాంట్రాక్టు కార్మికులకు బోనస్ అందించనున్నారు. ఒక్కొక్కరికి రూ.5,500 చొప్పున చెల్లించ నున్నారు. దీంతో సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల కుటుంబాల్లోనూ దసరా ఆనందం నిండనుంది. బొగ్గు గనుల్లో రేయింబవళ్లు శ్రమిస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పడుతున్న కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని యాజమాన్యం పేర్కొంది. పండుగ వేళ బోనస్ ప్రకటనతో కార్మికుల్లో సంతోషం వ్యక్తమవుతోంది.

## మోదీపై వ్యాఖ్యలు.. పరువు నష్టం కేసులో రాహుల్‌కు సుప్రీంలో తాత్కాలిక ఊరట

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎదుర్కొంటున్న పరువునష్టం కేసులో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసులో కింది కోర్టు విచారణపై మధ్యంతర స్టే విధించింది. రాహుల్ పిటిషన్‌పై స్పందన తెలియజేయాలని మహారాష్ట్ర ప్రభుత్వం, ఫిర్యాదుదారుకు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. రాహుల్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్‌తో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పరువునష్టం కేసును కొట్టివేయాలన్న రాహుల్ అభ్యర్థనను బాంబే హైకోర్టు గతంలో తిరస్కరించింది. ఈ ఉత్తర్వులను ఆయన సుప్రీంకోర్టులో సవాలు చేశారు. రాహుల్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. తదుపరి విచారణ జరిగే వరకు కింది కోర్టు ప్రక్రియను నిలిపివేస్తూ ధర్మాసనం ఆదేశాలిచ్చింది. 2018 సెప్టెంబరులో రాజస్థాన్‌లో జరిగిన ఓ సభలో ప్రధాని మోదీని ఉద్దేశించి రాహుల్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని బీజేపీ నేత మహేశ్ ముకుంచంద్ శ్రీశ్రీమాల్ ఫిర్యాదు చేశారు. 'చోరోంకే సర్దార్', 'కమాండర్ ఇన్ థీఫ్' వంటి పదాలతో ప్రధాని ప్రతిష్ఠకు భంగం కలిగించారని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు బీజేపీ సభ్యుల గౌరవాన్ని కూడా దెబ్బతీశాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదులోని అంశాలను పరిశీలించిన గిర్గావ్ మెజిస్ట్రేట్ కోర్టు 2019 ఆగస్టులో రాహుల్‌కు సమన్లు జారీ చేసింది. ఈ క్రిమినల్ చర్యలను రద్దు చేయాలని ఆయన బాంబే హైకోర్టును ఆశ్రయించారు. అయితే, సమన్ల జారీలో స్పష్టమైన చట్టవిరుద్ధత కనిపించడం లేదంటూ సెప్టెంబరు 8న హైకోర్టు ఆయన పిటిషన్‌ను తిరస్కరించింది. వ్యాఖ్యలు పరువునష్టం కిందకు వస్తాయా? వాటి ప్రభావం ఎంత? అన్నది విచారణలో తేలాల్సి ఉందని పేర్కొంది. సుప్రీంకోర్టును ఆశ్రయించేందుకు రాహుల్‌కు ఆరు వారాల పాటు మెజిస్ట్రేట్ ఎదుట హాజరు నుంచి మినహాయింపు కూడా ఇచ్చింది.

## ఇంద్రకీలాద్రిపై తమిళనాడు సీఎం విజయ్.. కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు

అమరావతి: తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ మంగళవారం విజయవాడలో పర్యటించారు. ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన ఆయన, ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. చెన్నై నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న ఆయన, అక్కడి నుంచి నేరుగా ఇంద్రకీలాద్రికి బయలుదేరారు. ఆలయానికి చేరుకున్న సీఎం విజయ్‌కు అర్చకులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారిని దర్శించుకోగా, పండితులు వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలను అందజేశారు. విజయ్ ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి రాష్ట్రానికి రావడంతో విజయవాడ నగరంలో కోలాహలం నెలకొంది. ఆయన రాకను తెలుసుకున్న అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో గన్నవరం విమానాశ్రయానికి తరలివచ్చారు. ఆయన కాన్వాయ్‌ను అనుసరిస్తూ అభిమానులు తమ ఉత్సాహాన్ని చాటుకున్నారు.

## ఏజెన్సీలోని కానిస్టేబుల్ పోస్టుల్లో ఎస్టీలకు 75 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి: కవిత డిమాండ్

హైదరాబాద్: తెలంగాణ ఏజెన్సీ ప్రాంతాల్లోని కానిస్టేబుల్ పోస్టుల్లో షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ)కు 75 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే జోక్యం చేసుకోవాలని ఆమె కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1988లో జారీ చేసిన జీవో 109, తెలంగాణ ఏర్పడిన తర్వాత 2018లో విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ 49 ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లోని కానిస్టేబుల్ ఉద్యోగాల్లో ఎస్టీలకు 75 శాతం రిజర్వేషన్ కల్పించాలని కవిత పేర్కొన్నారు. అయితే, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఇటీవల జారీ చేసిన 2026 పోలీస్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్‌లో ఈ నిబంధనను అమలు చేయలేదని ఆమె ఆరోపించారు. దీనివల్ల ఆదివాసీ, గిరిజన యువత కానిస్టేబుల్ ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. గతంలో 2015, 2018, 2022 సంవత్సరాల్లో విడుదలైన కానిస్టేబుల్ నోటిఫికేషన్లలో ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసీ, గిరిజన యువతకు 75 శాతం రిజర్వేషన్లు అమలు చేశారని గుర్తుచేశారు. కానీ, 2026 నోటిఫికేషన్‌లో ఎందుకు అమలు చేయడం లేదని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ నిర్ణయంతో ఆసిఫాబాద్, నాగర్‌కర్నూల్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్, మంచిర్యాల, వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లోని గిరిజన యువత 400కు పైగా కానిస్టేబుల్ పోస్టులను కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. హోంమంత్రిత్వ శాఖను కూడా పర్యవేక్షిస్తున్న రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి, 2026 కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్‌లో అవసరమైన సవరణలు చేసి ఆదివాసీ, గిరిజన యువతకు పూర్తి న్యాయం చేయాలని కవిత డిమాండ్ చేశారు.

## తిరుమలలో సాధారణంగా భక్తుల రద్దీ.. సర్వదర్శనానికి 8 గంటలు

తిరుపతి: కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు తిరుమలకు వస్తున్న భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. టైమ్ స్లాట్ టోకెన్లు లేని భక్తులకు సర్వదర్శనానికి సుమారు 8 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 17 కంపార్ట్‌మెంట్లలో భక్తులు స్వామివారి దర్శనం కోసం వేచి ఉన్నారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది. క్యూలైన్లలో, కంపార్ట్‌మెంట్లలో వేచి ఉన్న భక్తులకు అన్నప్రసాదం, తాగునీరు, పాలను అందిస్తోంది. నిన్న మొత్తం 83,322 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. వీరిలో 31,312 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. ఒక్కరోజే స్వామివారి హుండీ ఆదాయం రూ. 2.93 కోట్లుగా నమోదైంది.

## ఓట్ల చోరీతో అధికారం నిలబెట్టుకునే పన్నాగం

హైదరాబాద్: భాజపా ఉనికి ఉన్న రాష్ట్రాల్లో సర్ ద్వారా ఓట్లను తొలగించి అధికారాన్ని కైవసం చేసుకుంది. బెంగాల్, బిహార్, హరియాణా, మహారాష్ట్రల్లో భాజపా ప్రభుత్వాలు ఏర్పాటవడమే ఇందుకు ఉదాహరణ. సర్ అమలు చేయని, భాజపా ఉనికి లేని రాష్ట్రాల్లోనే ఇతర పార్టీలు విజయం సాధించాయి. 2014లో దేశంలో 81 కోట్ల ఓట్లు ఉండేవి. 2019లో 91 కోట్లకు, 2024లో 97 కోట్లకు పెరిగాయి. మరి 2029 ఎన్నికల నాటికి ఎన్ని ఉండాలి? సర్ పేరిట ఇప్పటికే 13 కోట్లు తొలగించారు. ఇంకో ఐదారు కోట్ల ఓట్లు తొలగించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రస్తుత దేశ జనాభా 140 కోట్లు. సరాసరిగా 70-75% లెక్కేసుకుంటే 100 కోట్లకు పైగా ఓట్లు ఉండాలి. తొలగించినవి పోను 84 కోట్లే ఉన్నాయి. 81, 91, 97 కోట్ల ఓట్లు ఉన్నప్పుడు జనాభా ఎంత? 13 కోట్ల ఓట్లు తొలగించినప్పుడు జనాభా ఎంత? జనాభా పెరిగితే ఓట్లు పెరగాలి కదా? దీనికి ప్రధాని పార్లమెంట్‌లో సమాధానం చెప్పాల్సిందే. దేశ విభజన తర్వాత కోట్ల మంది ప్రజలు పాకిస్థాన్ నుంచి భారత్‌కు తరలివచ్చారు. వారందరికీ ఓటు హక్కు కల్పించి ఎన్నికలు నిర్వహించాలని నాటి ప్రధాని నెహ్రూ ఆలోచన. 1950 నాటి ఎన్నికల జాబితాల తయారీ ప్రక్రియలో... మీ తండ్రి, తాత ఎవరు, ఎక్కడ నుంచి వచ్చారని కొన్ని కాలమ్స్ పెట్టారు. ఇందిరాగాంధీ, వాజ్‌పేయిల హయాంలో.. లిస్ట్‌లో లేని వారికి ఓటు కల్పించడానికే సర్‌ను ఉపయోగించారు. 2014లో భాజపా వచ్చాక, అధికారాన్ని పదిలం చేసుకోవాలని... ప్రాంతాలు, భాషలు, జాతులు, మతాల మధ్య చిచ్చుపెట్టారు. తమను వ్యతిరేకించే వారి ఓట్లన్నీ తొలగించాలని కుట్ర పన్నారు. "భారత ఎన్నికల సంఘం తీసుకుంటున్న నిర్ణయాల్లో తప్పులు జరుగుతున్నాయని అందులోని ఇద్దరు సభ్యులే చెబుతున్నారు. అలాంటప్పుడు సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై చర్యలు తీసుకోవడానికి ప్రధాని నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్‌షాలకు ఉన్న అభ్యంతరాలేంటి, ఆయన్ని ఎందుకు కాపాడుతున్నారు, మీతో కలిసి ఓట్లు తొలగించడమే ఇందుకు కారణం కాదా" అంటూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పిలుపుతో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో.. దిల్లీలో సోమవారం ఇండియా కూటమి చేపట్టిన 'మార్చ్ ఫర్ డెమోక్రసీ' ర్యాలీలో పాల్గొనేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ సహా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు సోమవారం దిల్లీకి తరలివచ్చారు. ర్యాలీకి ముందు.. పోరాట పంథాపై తెలంగాణభవన్‌లోని అంబేడ్కర్ ఆడిటోరియంలో శ్రేణులకు రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "ఆనాడు భగత్‌సింగ్ నేతృత్వంలో సైమన్ గో బ్యాక్ నినాదమే దేశ స్వాతంత్ర్య పోరాటానికి దారులు వేసింది. నేడు రాహుల్‌గాంధీ నేతృత్వంలో జ్ఞానేశ్ గో బ్యాక్ నినాదమే భాజపా నుంచి దేశానికి విముక్తి కల్పిస్తుంది. దీన్నే మరో స్వాతంత్ర్య పోరాటస్థాయిలో ఉద్యమాన్ని కొనసాగిద్దాం. ఎన్నికల ప్రధాన అధికారిని.. ప్రధాని, ప్రధాన ప్రతిపక్షనేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కమిటీగా ఏర్పడి ఎన్నుకునేవారు. 2023లో మోదీ ప్రభుత్వం చట్టాన్ని సవరించి ఈ ఎన్నిక కమిటీలో సీజేఐని తొలగించి, కేంద్ర హోంశాఖ మంత్రిని తీసుకొచ్చింది. జ్ఞానేశ్‌కుమార్ వద్దని రాహుల్‌గాంధీ పూర్తిగా వ్యతిరేకించినా.. ప్రతిపక్షం గొంతు నొక్కుతూ ప్రధాని, హోంమంత్రి ఆయన్నే నియమించారు. వారిచ్చిన టాస్క్ ప్రకారమే.. బిహార్, బెంగాల్, హరియాణా, మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్‌లలో ఆ పార్టీని వ్యతిరేకిస్తున్న దళితులు, ఆదివాసీలు, గిరిజనులు, మైనారిటీలు, యువత ఓట్లను జ్ఞానేశ్‌కుమార్ తీసేయించారు. సోషల్ మీడియాను ఏఐతో అనుసంధానించి.. భాజపాకు, మోదీకి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్న వారి ఓట్లనూ తొలగిస్తున్నారు. ఈ కుట్రను మొదటిసారిగా బయటపెట్టింది రాహుల్‌గాంధీ. ఆయన నేతృత్వంలో భాజపా దురాగతాలను సమర్థంగా తిప్పికొడతాం" అని వివరించారు. ప్రజల మధ్య విభజన తేవాలనే కుట్ర.

# జంతర్‌మంతర్ బంద్.. రామ్‌లీలాలో గళం విప్పాలంటే రోజుకు రూ.1.21 లక్షలు!

ఢిల్లీ: ఢిల్లీలో నిరసన ప్రదర్శనలకు వేదిక మారింది. గతంలో జంతర్ మంతర్ వద్ద ఆందోళనలు నిర్వహించే వారు ఇప్పుడు ప్రత్యామ్నాయ ప్రదేశాలను ఆశ్రయించాల్సి వస్తోంది. అయితే కొత్తగా కేటాయించిన రామ్‌లీలా మైదాన్‌లో నిరసన చేపట్టాలంటే భారీ మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తోంది. రోజుకు రూ.50 వేల అద్దెతో పాటు ఇతర చెల్లింపులు కలిపి తొలిరోజే రూ.1.21 లక్షల వరకు వెచ్చించాల్సి వస్తోంది. దీనికి తోడు ఈ ఏడాదిలో డిసెంబరు 29, 30, 31 తేదీలు మినహా మైదాన్ అందుబాటులో లేదని అధికారులు చెబుతున్నారు.

### రోజుకు రూ.50 వేల అద్దె

ఢిల్లీలోని 12 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న రామ్‌లీలా మైదాన్‌లో సుమారు 50 వేల మంది పాల్గొనేలా కార్యక్రమాలు నిర్వహించవచ్చు. ఈ మైదాన్ బుకింగ్ కోసం రోజుకు రూ.50 వేలు చెల్లించాలి. అదనంగా రూ.55 వేల సెక్యూరిటీ డిపాజిట్ ఇవ్వాలి. ఇది తిరిగి చెల్లిస్తారు. పన్నులతో కలిపి ఒక్కరోజు బుకింగ్‌కు తొలుత రూ.1.21 లక్షల వరకు ఖర్చవుతుందని అధికారులు వెల్లడించారు. మైదాన్‌లో చిన్న ప్రాంతాన్ని ఉచిత నిరసనలకు కేటాయించినా.. అక్కడ కేవలం 150 మందికే అవకాశం ఉంది.

### పోలీసుల అనుమతి తప్పనిసరి

ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యానవన విభాగం ద్వారా మైదాన్‌ను బుక్ చేసుకోవాలి. దరఖాస్తుకు ఢిల్లీ పోలీసుల నిరభ్యంతర పత్రం తప్పనిసరి. అక్టోబరు 11న జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం జంతర్ మంతర్‌ను నిరసన వేదికల జాబితా నుంచి తొలగించారు. దాని స్థానంలో రామ్‌లీలా మైదాన్, బురారీ మైదాన్, తూర్పు ఢిల్లీలోని సీబీడీ మైదాన్‌లను కేటాయించారు. ఈ మూడు ప్రాంతాల్లో నిరసనల నిర్వహణకు సంబంధించిన సమగ్ర మార్గదర్శకాలను ప్రత్యేకంగా విడుదల చేస్తామని పోలీసులు తెలిపారు.

### ట్రాఫిక్ సమస్యలూ తప్పవు

రామ్‌లీలా మైదాన్ రద్దీగా ఉండే వాణిజ్య ప్రాంతంలో ఉంది. సమీపంలో మూడు ఆసుపత్రులు, మున్సిపల్ సంస్థల ప్రధాన కార్యాలయాలు ఉన్నాయి. భారీ సభలు జరిగినప్పుడు చుట్టుపక్కల రహదారులపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయని అధికారులు చెబుతున్నారు. అసఫ్ అలీ రోడ్డులో వాహనాల రాకపోకలను వన్‌సైడ్‌గా మార్చడంతో పాటు ఇతర మార్గాల్లోనూ మళ్లింపులు చేపట్టాల్సి వస్తుంది. 2014లో ఇక్కడ జరిగిన బీజేపీ సభ కారణంగా దాదాపు నాలుగు కిలోమీటర్ల దూరంలోని ఐటీఓ వరకు ట్రాఫిక్ స్తంభించిందని ఓ అధికారి గుర్తుచేశారు.

### చరిత్రకు సాక్షిగా మైదాన్

ఒకప్పుడు చెరువుగా ఉన్న ఈ ప్రాంతాన్ని 1930 నాటికి చదును చేశారు. 1932 నుంచి ఇక్కడ రామ్‌లీలా వేడుకలు నిర్వహిస్తున్నారు. స్వాతంత్ర్యం తర్వాత శరణార్థులకు ఉపాధి కల్పించేలా 1951లో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశారు. అనంతరం దేశ రాజకీయాల్లోనూ ఈ మైదాన్ కీలక వేదికగా నిలిచింది. 1975లో అత్యవసర పరిస్థితి ప్రకటించిన రోజున జయప్రకాశ్ నారాయణ్, అటల్ బిహారీ వాజ్‌పేయి ఇక్కడ సభలో ప్రసంగించారు. 2013లో అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఇక్కడే ప్రమాణ స్వీకారం చేశారు.

# నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలకు రిజర్వేషన్లు ఖరారు

అమరావతి : నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాల ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. 17 నగరపాలక సంస్థల్లో మేయర్ పదవులను ఎస్టీ-1, ఎస్సీ-2, బీసీ-5, మహిళలు (జనరల్)-5, జనరల్ (అన్‌రిజర్వ్‌డ్)కు 4 కేటాయించారు. 106 పురపాలక సంఘాల్లో ఎస్టీ-3, ఎస్సీ-14, బీసీ-36, మహిళలు(జనరల్)-27, అన్ రిజర్వ్‌డ్‌కు 26 ఛైర్‌పర్సన్ పదవులు కేటాయిస్తూ సోమవారం పురపాలకశాఖ గెజిట్ విడుదల చేసింది. మొత్తం 123 నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాల్లో.. బీసీలకు 41, ఎస్సీలకు 16, ఎస్టీలకు 4 స్థానాలు కేటాయించారు. 50 శాతం స్థానాల్లో మహిళలే గద్దెనెక్కనున్నారు. నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాల్లో వార్డుల వారీ రిజర్వేషన్లు కూడా విడుదల చేశారు. కర్నూలు, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థలను ఎస్సీలకు, మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ ఎస్టీకి దక్కాయి. మహా విశాఖపట్నం నగరపాలక సంస్థతో పాటు గుంటూరు, కడప, శ్రీకాకుళం, విజయనగరం కార్పొరేషన్లలో మహిళలే మేయర్లు కానున్నారు.

### శ్రీకాకుళం, అనకాపల్లి జిల్లాల్లో మహిళలదే పైచేయి..

శ్రీకాకుళం జిల్లాలోని మూడు మున్సిపాలిటీలూ మహిళలకే దక్కాయి. పార్వతీపురం మన్యం జిల్లాలోని మూడు పురపాలక సంఘాల్లో రెండింట్లో బీసీ మహిళలకే అవకాశం లభించింది. అనకాపల్లి జిల్లాలోని నర్సీపట్నం, యలమంచిలి మున్సిపాలిటీలు రెండూ మహిళలకే దక్కాయి. బాపట్ల జిల్లాలోని మూడింటిలో రెండు మహిళలకే కేటాయించారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని 6 పురపాలక సంఘాల్లో నాలుగు చోట్ల మహిళలు ఛైర్‌పర్సన్లుగా ఎన్నికయ్యే అవకాశం లభించింది. వైఎస్సార్ కడప జిల్లాలో 8 పురపాలక సంఘాలు ఉండగా.. ఐదు మహిళలకు దక్కాయి. కర్నూలు జిల్లాలోని మూడు పురపాలక సంఘాల్లో రెండుచోట్ల మహిళలకు అవకాశం లభించింది. తూర్పుగోదావరి జిల్లాలోని మూడింటిలో రెండు మహిళలకే దక్కాయి. విజయనగరం జిల్లాలోని మూడు పురపాలక సంఘాల్లో మూడూ మహిళలకు లభించాయి.

కాకినాడ నగరపాలక సంస్థలో 2005 ఎన్నికల్లో బీసీ మహిళ, 2017 ఎన్నికల్లో జనరల్ మహిళలు మేయర్లుగా ఎన్నికయ్యారు. ఈసారి అక్కడి నుంచి బీసీ మహిళకు మేయర్‌గా ఎన్నికయ్యే అవకాశం లభించింది. కాకినాడ జిల్లాలోని మున్సిపాలిటీల్లో మూడు ఎస్సీలకు దక్కాయి. బాపట్ల జిల్లాలోని మూడింట రెండు ఎస్సీలకు లభించాయి. ప్రకాశం జిల్లాలోని నాలుగు పురపాలక సంఘాలూ జనరల్ అయ్యాయి. పల్నాడు జిల్లాలోని ఎనిమిదింటిలో నాలుగు జనరల్‌గా నిర్ణయించారు.

### జిల్లాల వారీగా పురపాలక సంఘాల రిజర్వేషన్ల వివరాలు

మొత్తం 106: ఎస్టీ జనరల్ 2, ఎస్టీ మహిళ 1, ఎస్సీ జనరల్ 7, ఎస్సీ మహిళ 7, బీసీ జనరల్ 18, బీసీ మహిళ 18, జనరల్ మహిళ 27, జనరల్ (అన్ రిజర్వ్‌డ్) 26.

శ్రీకాకుళం: ఇచ్ఛాపురం (బీసీ మహిళ), పలాస-కాశీబుగ్గ (మహిళ జనరల్), ఆమదాలవలస (మహిళ జనరల్).

విజయనగరం: రాజాం (బీసీ మహిళ), నెల్లిమర్ల (బీసీ జనరల్), బొబ్బిలి (మహిళ జనరల్),

పార్వతీపురం మన్యం: పార్వతీపురం (మహిళ జనరల్), సాలూరు (బీసీ మహిళ), పాలకొండ (బీసీ మహిళ).

అనకాపల్లి: నర్సీపట్నం (బీసీ మహిళ), యలమంచిలి (మహిళ జనరల్).

తూర్పు గోదావరి: నిడదవోలు (ఎస్సీ మహిళ), కొవ్వూరు (మహిళ జనరల్), మండపేట (జనరల్).

కాకినాడ: ఏలేశ్వరం (ఎస్సీ మహిళ), సామర్లకోట (ఎస్సీ జనరల్), పిఠాపురం (ఎస్సీ జనరల్), తుని (బీసీ మహిళ), గొల్లప్రోలు (జనరల్), పెద్దాపురం (జనరల్).

బీఆర్ అంబేద్కర్ కోనసీమ: ముమ్మిడివరం (బీసీ మహిళ), రామచంద్రపురం (బీసీ జనరల్), అమలాపురం (జనరల్).

ఏలూరు: చింతలపూడి (ఎస్సీ మహిళ), నూజివీడు (ఎస్సీ జనరల్), జంగారెడ్డిగూడెం (బీసీ మహిళ).

పశ్చిమ గోదావరి: పాలకొల్లు (బీసీ మహిళ), నరసాపురం (మహిళ జనరల్), ఆకివీడు (మహిళ జనరల్), భీమవరం (మహిళ జనరల్), తణుకు (జనరల్), తాడేపల్లిగూడెం (జనరల్).

కృష్ణా: ఉయ్యూరు (ఎస్సీ జనరల్), గుడివాడ (బీసీ మహిళ), తాడిగడప (బీసీ జనరల్), పెడన (మహిళ జనరల్).

ఎన్టీఆర్: కొండపల్లి (ఎస్సీ మహిళ), తిరువూరు (బీసీ జనరల్), జగ్గయ్యపేట (మహిళ జనరల్), నందిగామ (జనరల్).

గుంటూరు: పొన్నూరు (మహిళ జనరల్), తెనాలి (జనరల్).

పల్నాడు: పిడుగురాళ్ల (బీసీ జనరల్), సత్తెనపల్లి (బీసీ జనరల్), చిలకలూరిపేట (మహిళ జనరల్), మాచర్ల (మహిళ జనరల్), గురజాల (జనరల్), దాచేపల్లి (జనరల్), వినుకొండ (జనరల్), నరసరావుపేట (జనరల్).

బాపట్ల: చీరాల (ఎస్సీ మహిళ), బాపట్ల (ఎస్సీ జనరల్), రేపల్లె (మహిళ జనరల్).

ప్రకాశం: కందుకూరు (జనరల్), చీమకుర్తి (జనరల్), అద్దంకి (జనరల్), దర్శి (జనరల్).

మార్కాపురం: పొదిలి (ఎస్సీ జనరల్), కనిగిరి (మహిళ జనరల్), గిద్దలూరు (జనరల్), మార్కాపురం (జనరల్).

నెల్లూరు: గూడూరు (ఎస్టీ మహిళ), అల్లూరు (ఎస్టీ జనరల్), బుచ్చిరెడ్డిపాలెం (మహిళ జనరల్), ఆత్మకూరు (మహిళ జనరల్), కావలి (జనరల్).

తిరుపతి: సూళ్లూరుపేట (ఎస్సీ మహిళ), పుత్తూరు (బీసీ జనరల్), శ్రీకాళహస్తి (బీసీ జనరల్), వెంకటగిరి (మహిళ జనరల్), నాయుడుపేట (మహిళ జనరల్).

చిత్తూరు: కుప్పం (ఎస్సీ జనరల్), పుంగనూరు (బీసీ మహిళ), పలమనేరు (మహిళ జనరల్), నగరి (జనరల్).

అన్నమయ్య: మదనపల్లె (బీసీ జనరల్), రాయచోటి (బీసీ జనరల్), బి.కొత్తకోట (బీసీ జనరల్).

వైఎస్సార్ కడప: యర్రగుంట్ల (బీసీ మహిళ), రాజంపేట (బీసీ మహిళ), కమలాపురం (మహిళ జనరల్), జమ్మలమడుగు (మహిళ జనరల్), పులివెందుల (మహిళ జనరల్), ప్రొద్దుటూరు (జనరల్), బద్వేలు (జనరల్), మైదుకూరు (జనరల్).

అనంతపురం: గుత్తి (ఎస్సీ మహిళ), గుంతకల్లు (బీసీ మహిళ), తాడిపత్రి (బీసీ జనరల్), కళ్యాణదుర్గం (మహిళ జనరల్), రాయదుర్గం (జనరల్)

శ్రీసత్యసాయి: కదిరి (బీసీ మహిళ), హిందూపురం (బీసీ జనరల్), మడకశిర (బీసీ జనరల్), పుట్టపర్తి (బీసీ జనరల్), పెనుకొండ (బీసీ జనరల్), ధర్మవరం (జనరల్).

నంద్యాల: ఆత్మకూరు (ఎస్టీ జనరల్), ఆళ్లగడ్డ (బీసీ మహిళ), నందికొట్కూరు (బీసీ మహిళ), బేతంచెర్ల (బీసీ జనరల్), నంద్యాల (బీసీ జనరల్), డోన్ (మహిళ జనరల్).

కర్నూలు: గూడూరు (బీసీ మహిళ), ఆదోని (మహిళ జనరల్), ఎమ్మిగనూరు (జనరల్).

### ఈ జిల్లాల్లో బీసీలదే ఆధిపత్యం

అన్నమయ్య జిల్లాలో మదనపల్లె, రాయచోటి, బి.కొత్తకోట పురపాలక సంఘాలు ఉండగా.. అన్ని చోట్లా బీసీలకు అవకాశం దక్కింది. పార్వతీపురం మన్యం జిల్లాలో మూడు పురపాలక సంఘాల్లోనూ మహిళలే ఛైర్‌పర్సన్లు కానున్నారు. శ్రీసత్యసాయి జిల్లాలోని ఆరు పురపాలక సంఘాల్లో 5 చోట్ల బీసీలకు పీఠం ఖరారైంది. ధర్మవరం అన్ రిజర్వ్‌డ్ అయింది. నంద్యాల జిల్లాలోని ఆరు పురపాలక సంఘాల్లో నాలుగు చోట్ల బీసీలు ఛైర్‌పర్సన్లుగా ఎన్నికయ్యే అవకాశం దక్కింది. బీఆర్ అంబేద్కర్ జిల్లా కోనసీమలోని మూడు పురపాలక సంఘాల్లో రెండు చోట్ల బీసీలకు అవకాశం లభించింది.

### 17 నగరపాలక సంస్థల్లో మేయర్ రిజర్వేషన్లు

శ్రీకాకుళం: మహిళ (జనరల్); విజయనగరం: మహిళ (జనరల్); విశాఖపట్నం: మహిళ (జనరల్); రాజమహేంద్రవరం: ఎస్సీ (జనరల్); కాకినాడ: బీసీ మహిళ; ఏలూరు: బీసీ (జనరల్); మచిలీపట్నం: బీసీ మహిళ; మంగళగిరి-తాడేపల్లి: ఎస్టీ (జనరల్); గుంటూరు: మహిళ (జనరల్); విజయవాడ: జనరల్; ఒంగోలు: జనరల్; నెల్లూరు: జనరల్; తిరుపతి: జనరల్; చిత్తూరు: బీసీ (జనరల్); అనంతపురం: బీసీ (జనరల్); కడప: మహిళ (జనరల్); కర్నూలు: ఎస్సీ మహిళ

మొత్తం 17: ఎస్టీ 1, ఎస్సీ జనరల్ 1, ఎస్సీ మహిళ 1, బీసీ మహిళ 2, బీసీ జనరల్ 3, మహిళ జనరల్ 5, జనరల్ (అన్ రిజర్వ్‌డ్) 4.

## హాస్టళ్లకు సరుకుల సరఫరా స్థానిక వెండర్లకే ఇవ్వాలి: హరీశ్ రావు

హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలకు సరకుల సరఫరా చేసే విధానంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సరకుల సరఫరా కోసం నూతనంగా ప్రవేశపెట్టిన పీఎంయూ (ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్) టెండర్లను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విధానం స్థానిక చిరు వ్యాపారుల ప్రయోజనాలను తీవ్రంగా దెబ్బతీస్తుందని ఆరోపించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ, గతంలో మాదిరిగానే పాఠశాలను ఒక యూనిట్‌గా పరిగణించి, డీపీసీ (జిల్లా కొనుగోలు కమిటీ) ద్వారా స్థానిక వ్యాపారులకే సరఫరా బాధ్యతలు అప్పగించాలని స్పష్టం చేశారు. అప్పుడే చిరు వ్యాపారులకు భరోసా ఉంటుందని, విద్యార్థులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందుతాయని పేర్కొన్నారు. స్థానిక వ్యాపారులకు అవకాశం ఇవ్వకుండా ఒకే సంస్థకు టెండర్లు అప్పగించడం వెనుక భారీగా కమీషన్ల ప్రయోజనాలు ఉన్నాయని ఆయన విమర్శించారు. "కేవలం కమీషన్ల కోసం కక్కుర్తిపడి, ఇప్పటికే బ్లాక్‌లిస్ట్‌లో ఉన్న ఒక సంస్థకు టెండర్లు కట్టబెట్టడం అత్యంత దుర్మార్గమైన చర్య" అని హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునఃసమీక్షించుకుని పాత విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ తమ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోని పక్షంలో, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## విదేశీ శక్తులతో కలిసి కమ్యూనిస్టుల కుట్ర: కిషన్ రెడ్డి

హైదరాబాద్: దేశంలో అరాచకం సృష్టించేందుకు కమ్యూనిస్టులు, కాంగ్రెస్ పార్టీలు విదేశీ శక్తులతో కలిసి కుట్ర పన్నుతున్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఢిల్లీలో నిరసనల పేరుతో ఈ పార్టీలు ఉద్దేశపూర్వకంగా దేశ ఆర్థిక వ్యవస్థను, శాంతిభద్రతలను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నాయని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన కిషన్ రెడ్డి... కమ్యూనిస్టుల పాత్రపై ప్రత్యేకంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. "కాంగ్రెస్, కమ్యూనిస్టులు చేస్తున్న ధర్నాల వల్ల ఢిల్లీ మార్కెట్ పూర్తిగా దెబ్బతింది. దసరా, దీపావళి వంటి పండుగ సీజన్‌లో చిన్న దుకాణదారులు సరుకులు తెచ్చుకోలేని దుస్థితిని కల్పించారు. కుట్రపూరితంగా ఢిల్లీ ప్రజల జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తూ వ్యాపారుల పొట్ట కొడుతున్నారు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ తన స్థాయిని మరిచి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్, కమ్యూనిస్టులు ప్రజాస్వామ్య హక్కులను దుర్వినియోగం చేస్తూ దేశ ప్రతిష్టను మంటగలుపుతున్నారని విమర్శించారు. ప్రధాని మోడీ, అమిత్ షా, అజిత్ దోవల్‌ను లక్ష్యంగా చేసుకుని బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమకు అనుకూలంగా తీర్పులు రాలేదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కూడా గద్దె దిగమనడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని కిషన్ రెడ్డి దుయ్యబట్టారు. ప్రభుత్వంపై విమర్శలు చేయడంలో తప్పులేదని, కానీ రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేసేలా వ్యవహరించడం దారుణమని ఆయన పేర్కొన్నారు.

## నామినేటెడ్ పదవుల్లో ఉన్న వారికి గుడ్ న్యూస్.. పదవీకాలం పెంచిన ఏపీ ప్రభుత్వం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని పలు ప్రభుత్వ కార్పొరేషన్లు, బోర్డులు, ఇతర సంస్థల్లో నామినేటెడ్ పోస్టుల పదవీకాలాన్ని మరో రెండు నెలల పాటు పొడిగించింది. ఈ మేరకు సంబంధిత శాఖల అధికారులు ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో ఛైర్మన్లు, డైరెక్టర్లు, ఇతర నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారు తమ విధుల్లో కొనసాగనున్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, పాలనాపరమైన అభివృద్ధి పనుల అమలుకు ఎలాంటి ఆటంకం కలగకుండా, వాటిని మరింత వేగవంతం చేసే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రస్తుతం పదవుల్లో ఉన్న నేతల పనితీరు, శాఖల మధ్య సమన్వయం ఆధారంగా ఈ పొడిగింపు వర్తిస్తుందని తెలుస్తోంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై పలువురు కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు హర్షం వ్యక్తం చేశారు. తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఈ పొడిగింపు కాలంలో ప్రజాసేవలో మరింత చురుగ్గా పనిచేస్తామని వారు తెలిపారు. ఈ పొడిగింపుతో అభివృద్ధి పనుల కొనసాగింపునకు మార్గం సుగమం అయిందని పేర్కొన్నారు.

## ఎల్బీనగర్-హయత్‌నగర్ డబుల్ డెక్కర్ కారిడార్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్ : తెలంగాణలోని పలు కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంగళవారం ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులపై చర్చించగా, కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. హైదరాబాద్‌లోని అత్యంత రద్దీ మార్గాల్లో ఒకటైన ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి గడ్కరీ ఆమోదం తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ కష్టాలు గణనీయంగా తీరనున్నాయి. వీటితో పాటు, కృష్ణా నదిపై నిర్మించతలపెట్టిన ఐకానిక్ కేబుల్ బ్రిడ్జల శంకుస్థాపన ప్రతిపాదనకు కూడా ఆయన సానుకూలత వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాలను కలిపే హైదరాబాద్-అమరావతి గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంపైనా ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఈ ప్రతిపాదనపై కూడా గడ్కరీ సానుకూలంగా స్పందించినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. ఇదే క్రమంలో, నవంబర్ 19 నుంచి 22 వరకు హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'ఇండియన్ రోడ్' కాంగ్రెస్ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని గడ్కరీని ఆయన ఆహ్వానించారు.

# మరోసారి చెపుతున్నా.. అధికారం జెన్-జీది, నాది బాల్ థాకరే పాత్ర: విజయసాయిరెడ్డి

అమరావతి: రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి తన రాజకీయ భవిష్యత్‌పై మరో ప్రకటన చేశారు. ఆయన త్వరలోనే పార్టీ పెట్టబోతుండడం తెలిసిందే. అందుకు తగిన సన్నాహాలు జోరుగా సాగుతున్నాయని వెల్లడించారు. రాజకీయాల్లో తనది బాల్ థాకరే (శివసేన వ్యవస్థాపకుడు) వంటి పాత్రేనని, అధికారం యువతరానిదే (జెన్-జీ) అని తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. "పార్టీ పేరు, జెండా, ఎజెండా ఈ పవిత్ర దసరా పర్వదినాల్లో సిద్ధం అవుతున్నాయి" అని వెల్లడించారు. తాను పార్టీ పెట్టవద్దని కోరుకునే వారు చేస్తున్న చౌకబారు ప్రచారాలకు విలువివ్వాల్సిన అవసరం లేదని కొట్టిపారేశారు. రాష్ట్రంలోని రెండు కుటుంబ పార్టీలపై తిరుగుబాటుగానే తన పార్టీ ఆవిర్భవిస్తుందని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గంలో మెరికల్లాంటి కొత్త నాయకత్వాన్ని తయారు చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. "మరోసారి చెపుతున్నా... అధికారం జెన్-జీది, నాది బాల్ థాకరే పాత్ర" అని తన పోస్టులో వివరించారు. గత సార్వత్రిక ఎన్నికల అనంతరం చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో విజయసాయిరెడ్డి వైసీపీకి దూరమైన విషయం తెలిసిందే. ఆ తర్వాత పార్టీకి రాజీనామా చేసి, కొంతకాలం వ్యవసాయంపై దృష్టి సారించారు. ఆయన వేరే పార్టీలో చేరతారంటూ ప్రచారం జరిగినా, వాటన్నింటినీ తోసిపుచ్చుతూ సొంతంగా పార్టీ పెట్టడానికే మొగ్గు చూపారు. తాజా పోస్టుతో విజయసాయిరెడ్డి ఏపీ రాజకీయాల్లో తన తదుపరి అడుగులను ఖరారు చేసినట్టయింది.

## ఢిల్లీలో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతా? కాంగ్రెస్‌పై కిషన్ రెడ్డి ఆగ్రహం

హైదరాబాద్: ప్రజాస్వామ్య హక్కుల విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఢిల్లీలో కాంగ్రెస్ నేతలు స్వేచ్ఛగా నిరసనలు చేస్తుంటే అనుమతిస్తున్నామని, కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో మాత్రం బీజేపీ నేతల నిరసనలను ఉక్కుపాదంతో అణచివేస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణలో రైతుల సమస్యలు, పోలీసు నియామకాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వంటి ప్రజా సమస్యలపై నిరసన తెలిపేందుకు ప్రయత్నిస్తే, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుతో సహా పలువురు నేతలను గృహ నిర్బంధం చేస్తున్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పర్యటిస్తూ ప్రధాని మోదీని, ఎన్నికల సంఘాన్ని, న్యాయవ్యవస్థను, సైన్యాన్ని విమర్శిస్తున్నా ఆయన హక్కులను కేంద్ర ప్రభుత్వం ఎన్నడూ అడ్డుకోలేదని స్పష్టం చేశారు. ఢిల్లీలో కాంగ్రెస్ నేతలకు ఉన్న ప్రజాస్వామ్య హక్కులు... తెలంగాణలోని బీజేపీ నేతలకు ఎందుకు ఉండవు? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. చేతిలో రాజ్యాంగం పట్టుకుంటే సరిపోదని, అధికారంలో ఉన్నప్పుడు దానిని ఆచరించాలని హితవు పలికారు. 1975లో ఎమర్జెన్సీ విధించి ప్రతిపక్ష నేతలను జైళ్లలో పెట్టిన చరిత్ర కాంగ్రెస్‌దని ఆయన గుర్తుచేశారు.

ఆర్టిఐ RTI EXPRESS ఎక్స్ ప్రెస్ తెలుగుదిన/మాసపత్రిక
* RNI. APTEL/2018/76797
* RNI. APTEL/2019/15838
www.rtiexpressnews.com



# వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

రెండు, మూడు రోజులుగా పైప్‌లైన్ లీకేజీ అధికారులకు

ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికుల ఆగ్రహం



పరిగి,నియోజకవర్గం,అక్టోబర్ 13, (ఆర్ టి ఐ ఎక్స్ ప్రెస్ ) న్యూస్ : ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ పథకం నీరు పైప్‌లైన్ లీకేజీ కారణంగా వృధాగా పోతోంది. పరిగి మున్సిపాలిటీ పరిధిలోని విద్యారణ్యపురి (తుంకులగడ్డ) ప్రాంతంలో మిషన్ భగీరథ నీటి పైప్‌లైన్ పగిలిపోవడంతో గత రెండు, మూడు రోజులుగా నీరు రోడ్డుపైకి ప్రవహిస్తూ వృధాగా పోతున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఫిర్యాదు చేసినా స్పందన కరువు!

ప్రాంతంలో నీటి పైప్‌లైన్ పగిలిపోవడంతో పెద్ద మొత్తంలో తాగునీరు వృధాగా పోతున్నప్పటికీ సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు. పైప్‌లైన్ లీకేజీ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు అవసరమైన తాగునీరు ఇలా వృధాగా పోతుండటంపై స్థానికులు ఆందోళన చెందుతున్నారు.ఒకవైపు ప్రజలకు తాగునీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచనలు చేస్తున్న అధికారులు, మరోవైపు పైప్‌లైన్ లీకేజీల ద్వారా నీరు వృధాగా పోతున్న సమస్యలను సకాలంలో పరిష్కరించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. నీటి లీకేజీని వెంటనే అరికట్టకపోతే మరింత నీరు వృధా అయ్యే అవకాశం ఉందని వారు పేర్కొంటున్నారు.వెంటనే మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తివిద్యారణ్యపురి (తుంకులగడ్డ) ప్రాంతంలో పగిలిపోయిన మిషన్ భగీరథ పైప్‌లైన్‌ను సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. తాగునీటి వృధాను అరికట్టి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రజాధనం, విలువైన తాగునీరు వృధా కాకుండా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి లీకేజీ సమస్యను పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి సమస్యపై దృష్టి సారించి, పైప్‌లైన్ లీకేజీని అరికట్టాలని విద్యారణ్యపురి ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# సంతోష్ నగర్ లో దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసిన మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా.

భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా.





జవహర్ నగర్, అక్టోబర్ 13( ఆర్ టి ఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్ ):శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జవహర్ నగర్ లోని సంతోష్ నగర్ కాలనీలో కొలువుదీరిన దుర్గామాత మండపంలో మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన చేసి, ఆ తర్వాత భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు, స్థానిక నాయకులు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ.. శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తి భావంతో పాటు ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, జవహర్ నగర్ అభివృద్ధిలో ముందుండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న కాలనీ వాసులను, ఉత్సవ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో. రమణప్ప, నరసింహ గౌడ్, సుధాకర్, విజయ్, మనోజ్, అనిరుద్, శ్రీమన్నారాయణ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, మహిళా భక్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వికలాంగుడికి వీల్‌చైర్ అందించి మానవత్వం చాటుకున్న అబ్బు అన్వర్

నిరుపేద వ్యక్తి ఇబ్బందిని గుర్తించి వెంటనే స్పందన

తనకు చేతనైన సహాయం చేయడమే మానవ ధర్మమని వ్యాఖ్య

సేవా కార్యక్రమాలపై పలువురి ప్రశంసలు



గద్వాల (ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్): గద్వాల పట్టణానికి చెందిన నిరుపేద దివ్యాంగుడు వీల్‌చైర్ లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ షూమార్ట్ యజమాని యూసుఫ్ కుమారుడు అబ్బు అన్వర్ వెంటనే స్పందించి వీల్‌చైర్‌ను అందజేశారు. దివ్యాంగుడి అవసరాన్ని గుర్తించి సహాయం చేయడం ద్వారా మానవత్వాన్ని చాటుకున్నారు. వీల్‌చైర్ అందుకున్న దివ్యాంగుడు అబ్బు అన్వర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అబ్బు అన్వర్ మాట్లాడుతూ నిరుపేదలకు పెద్ద మొత్తంలో సహాయం చేయలేకపోయినా, మనకు ఉన్నంతలో ఎదుటివారికి తోడ్పడటమే మానవ ధర్మమని పేర్కొన్నారు. ఎంత చిన్న సహాయం చేసినా అవసరంలో ఉన్నవారికి అది ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. సేవాభావం తన తండ్రి యూసుఫ్ నుంచి వారసత్వంగా వచ్చిందని తెలిపారు. గతంలోనూ నిరుపేదలకు పలు విధాలుగా సహాయ సహకారాలు అందించిన అబ్బు అన్వర్ సేవా కార్యక్రమాలపై పలువురు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు.

# పరిగి మున్సిపాలిటీలో మూలనపడ్డ రోడ్డు శుభ్రత యంత్రాలు..

లక్షలాది రూపాయల ప్రజాధనం వృథా

అవుతోందా? వినియోగంలోకి

తీసుకురావాలని పట్టణ ప్రజల విజ్ఞప్తి



పరిగి, నియోజకవర్గం, అక్టోబర్ 13,(ఆర్ టి ఐ ఎక్స్ ప్రెస్ ) న్యూస్ :పరిగిమున్సిపాలిటీ పరిధిలోని రోడ్లను పరిశుభ్రంగా ఉంచేందుకు అత్యాధునిక యంత్రాలను తీసుకొచ్చినప్పటికీ, అవి వినియోగంలోకి రాకుండా నిరుపయోగంగా పడి ఉన్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. రోడ్లను శుభ్రం చేసేందుకు మున్సిపాలిటీ సిబ్బంది ప్రతిరోజూ ఉదయాన్నే స్వీపింగ్ చేస్తున్నప్పటికీ, అదనంగా ఆధునిక శుభ్రత యంత్రాలను కొనుగోలు చేసి వాటిని ఉపయోగించకపోవడంపై పట్టణ ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం, రోడ్లపై దుమ్ము, చెత్త పేరుకుపోకుండా చూడడం మున్సిపాలిటీ ప్రధాన బాధ్యత. ఇందుకోసం ఆధునిక పరికరాలను సమకూర్చడం మంచి పరిణామమే అయినప్పటికీ, వాటిని ప్రజలకు ఉపయోగపడేలా వినియోగించకపోతే వాటి కొనుగోలు ఉద్దేశం నెరవేరదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ఒకవైపు పారిశుద్ధ్య సిబ్బంది రోడ్లను ఊడుస్తుండగా, మరోవైపు రోడ్లను శుభ్రం చేసేందుకు తెచ్చిన యంత్రాలు మూలనపడి ఉంటే వాటి అవసరం ఏమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. యంత్రాల నిర్వహణ, మరమ్మతులు, సిబ్బందికి శిక్షణ వంటి అంశాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే విషయాన్ని అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉంది.

### అధికారుల పర్యవేక్షణ ఏదీ?

ప్రజాధనంతో సమకూర్చిన యంత్రాలు నిరుపయోగంగా ఉండకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది. యంత్రాలు పనిచేసే స్థితిలో ఉన్నాయా? వాటిని ఎందుకు వినియోగించడం లేదు? ఎప్పటి నుంచి అవి నిలిపివేయబడ్డాయి? వాటి నిర్వహణకు తీసుకుంటున్న చర్యలేమిటి? అనే అంశాలపై మున్సిపల్ అధికారులు స్పష్టత ఇవ్వాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

### యంత్రాలను వెంటనే వినియోగంలోకి తీసుకురావాలి

పరిగి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ఆధునిక శుభ్రత యంత్రాలను అందుబాటులోకి తీసుకువచ్చి, వాటిని సమర్థవంతంగా వినియోగించాలని ప్రజలు కోరుతున్నారు. యంత్రాలు మరమ్మతులకు గురై ఉంటే వెంటనే బాగు చేయించాలని, అవసరమైన సిబ్బందిని నియమించి వాటి వినియోగంపై పర్యవేక్షణ చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రజాధనంతో కొనుగోలు చేసిన పరికరాలు అలంకారప్రాయంగా కాకుండా ప్రజలకు ఉపయోగపడేలా పనిచేయాలి. పరిగి మున్సిపల్ అధికారులు స్పందించి, నిరుపయోగంగా ఉన్న శుభ్రత యంత్రాల పరిస్థితిపై వివరాలు వెల్లడించి, వాటిని వినియోగంలోకి తీసుకురావాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# వికారాబాద్ జిల్లా ఏర్పాటుతో ప్రజలకు ఒరిగిందేమీ లేదు

అభివృద్ధిలో పరిగి, వికారాబాద్, తాండూరులకు తీవ్ర అన్యాయం

తెలంగాణ ఉద్యమ నాయకుడు, బీజేపీ నాయకుడు ముకుంద నాగేశ్వర్ విమర్శ



పరిగి, నియోజకవర్గం, అక్టోబర్ 13,(ఆర్ టి ఐ ఎక్స్ ప్రెస్ ) న్యూస్ :పరిగినీళ్లు, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవం అనే నినాదాలతో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆశలు నెరవేరలేదని తెలంగాణ ఉద్యమ నాయకుడు, బీజేపీ నాయకుడు ముకుంద నాగేశ్వర్ విమర్శించారు. వికారాబాద్ జిల్లాగా ఏర్పడినప్పటికీ జిల్లా ప్రజలకు ఆశించిన స్థాయిలో అభివృద్ధి ఫలాలు అందలేదని ఆయన ఆరోపించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని పరిగి, వికారాబాద్, తాండూరు ప్రాంతాలు అభివృద్ధిలో వెనుకబడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

### జిల్లా ఏర్పడినా అభివృద్ధి ఎక్కడ

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీళ్లు, నిధులు, నియామకాలతో పాటు ప్రజల ఆత్మగౌరవానికి ప్రాధాన్యత లభిస్తుందని ప్రజలు ఆశించారని ముకుంద నాగేశ్వర్ పేర్కొన్నారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ వికారాబాద్ జిల్లా ప్రజలకు ఆశించిన ప్రయోజనాలు అందలేదని విమర్శించారు. గతంలో నిధులు సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్ ప్రాంతాలకు తరలించారని ఆరోపించిన ఆయన, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ ప్రాంతానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. పరిగి, వికారాబాద్, తాండూరు ప్రాంతాలకు కూడా సమానంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.

### జీవో 317తో నిరుద్యోగులకు, యువతకు నష్టం

జీవో నంబర్ 317 వికారాబాద్ జిల్లా నిరుద్యోగులు, యువతకు శాపంగా మారిందని ముకుంద నాగేశ్వర్ అభిప్రాయపడ్డారు. జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించిన మంత్రులు పట్నం మహేందర్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డితో పాటు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలోనూ పరిగి, వికారాబాద్, తాండూరు ప్రాంతాలకు ఆశించిన ప్రయోజనాలు అందలేదని విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.

### సాగునీటి ప్రాజెక్టులతో ఒక్క ఎకరాకైనా నీరు అందిందా?

ప్రాణహిత-చేవెళ్ల, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుల ద్వారా జిల్లాలోని వ్యవసాయ భూములకు సాగునీరు అందించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆయన ఆరోపించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా భవిష్యత్తులోనైనా జిల్లాకు నీరు అందుతుందనే నమ్మకం రైతుల్లో కలగడం లేదన్నారు. సాగునీటి సౌకర్యాలు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జిల్లాలోని వ్యవసాయ రంగానికి ప్రాధాన్యతనిస్తూ ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.

### కొత్త మండలాలు, రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి

పరిపాలనా సౌలభ్యం కోసం పరిగిని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలన్న ప్రజల ఆకాంక్ష నెరవేరలేదని ముకుంద నాగేశ్వర్ తెలిపారు. కంకల్, దిర్సంపల్లి-దాదాపూర్, మరికల్, వెన్నచేడ్, తట్టేపల్లి వంటి ప్రాంతాల్లో కొత్త మండలాల ఏర్పాటు విషయంలోనూ తగిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరువ కావాలంటే పరిపాలనా వ్యవస్థను మరింత విస్తరించి, ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త మండలాలను ఏర్పాటు చేయాలని కోరారు.

### శంకుస్థాపనలకే పరిమితమైన మార్కెట్ భవనాలు

పరిగి పట్టణంలో 2015, 2022 సంవత్సరాల్లో శంకుస్థాపనలు చేసిన రైతుబజార్, మోడల్ వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్ల భవనాలు ఇంకా పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదని ఆయన ఆరోపించారు. రైతులు, చిరు వ్యాపారులు, వినియోగదారులకు ఉపయోగపడే మార్కెట్ సదుపాయాలను పూర్తి చేయడంలో జాప్యం ఎందుకని ప్రశ్నించారు. శంకుస్థాపనలకే పరిమితం కాకుండా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు.

### విద్యారంగంలోనూ వెనుకబడిన పరిగి

పరిగిలో కొత్త బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళా గురుకుల విద్యాసంస్థలు, డిగ్రీ కళాశాలల ఏర్పాటు జరగలేదని ముకుంద నాగేశ్వర్ పేర్కొన్నారు. ఇప్పటికే ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అవసరమైన భవన నిర్మాణం కూడా పూర్తి కాలేదని విమర్శించారు. విద్యార్థులు ఉన్నత విద్య కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో భాగంగా పరిగిలో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయలేదని, తాండూరులో కంది బోర్డు, స్టోన్ క్రషింగ్ పరిశ్రమల ఏర్పాటుకు కూడా తగిన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.

### జాతీయ రహదారి పనుల్లో తీవ్ర జాప్యం

టీఎస్‌పీఏ--మన్నెగూడ జాతీయ రహదారి పనులు 2019 నాటికే పూర్తికావాల్సి ఉండగా, ఇప్పటికీ పనులు కొనసాగుతున్నాయని ఆయన విమర్శించారు. రహదారి పనులు ఆలస్యం కావడంతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు పనుల పురోగతిపై స్పష్టత ఇచ్చి, నిర్ణీత గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### లక్నాపూర్ ప్రాజెక్టు పనులు ఎప్పుడు పూర్తవుతాయి

2018లో ప్రారంభమైన లక్నాపూర్ ప్రాజెక్టు సుందరీకరణ, పూడికతీత పనులు ఇప్పటికీ పూర్తికాలేదని ముకుంద నాగేశ్వర్ ఆరోపించారు. సాగునీటి వనరుల అభివృద్ధి, ప్రాజెక్టుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ప్రారంభించిన పనులను సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉంచకుండా నిధులు కేటాయించి త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

### కొడంగల్‌తో పాటు అన్ని ప్రాంతాలకు సమానంగా నిధులు కేటాయించాలి

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంలోనూ వికారాబాద్ జిల్లా అభివృద్ధిపై ప్రజలకు స్పష్టమైన భరోసా కల్పించలేకపోయిందని ముకుంద నాగేశ్వర్ విమర్శించారు. ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ ప్రాంతానికి వేల కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తున్నారని, అందులో కనీసం పదో వంతు కూడా పరిగి, తాండూరు, వికారాబాద్ ప్రాంతాలకు కేటాయించడం లేదని ఆయన ఆరోపించారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు.

ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న నాయకత్వం అవసరం

అభివృద్ధి, ప్రజా సమస్యలపై సరైన అవగాహన లేని నాయకత్వం ప్రాంతాల అభివృద్ధికి ఆటంకంగా మారుతుందని ముకుంద నాగేశ్వర్ అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలను అమలు చేయడంతో పాటు విద్య, వైద్యం, సాగునీరు, ఉపాధి, రహదారులు, మార్కెట్ సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమ ప్రాంత సమస్యలను అర్థం చేసుకుని, వాటి పరిష్కారం కోసం పోరాడే నూతన ఉద్యమ నాయకత్వాన్ని చట్టసభలకు పంపాలని ఆయన పిలుపునిచ్చారు.వికారాబాద్ జిల్లా ఏర్పాటు కేవలం పరిపాలనా మార్పుకే పరిమితం కాకుండా, ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకురావాలని, పరిగి, వికారాబాద్, తాండూరు ప్రాంతాలకు న్యాయమైన వాటా నిధులు, సాగునీరు, విద్యా సంస్థలు, ఉపాధి అవకాశాలు కల్పించాలని ముకుంద నాగేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వెట్టిచాకిరీ నిర్మూలనకు 'స్వేచ్ఛా రథం' ప్రారంభం

జెండా ఊపి ప్రచార వాహనాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్లు

కార్మికుల హక్కులు, వెట్టిచాకిరీపై విస్తృత అవగాహన

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ సహాయ నంబర్ 080-69434343



గద్వాల (ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్): జోగులాంబ గద్వాల జిల్లాలో వెట్టిచాకిరీ నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు చేపట్టిన 'స్వేచ్ఛా రథం' ప్రచార వాహనాన్ని జిల్లా అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) మధన్ మోహన్, (స్థానిక సంస్థలు) నర్సింగరావు జెండా ఊపి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈ వాహనాన్ని ప్రారంభించారు. ప్రచార వాహనం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ వెట్టిచాకిరీ నిర్మూలన, కార్మికుల హక్కులు, బాధితులు ఫిర్యాదు చేసేందుకు అందుబాటులో ఉన్న మార్గాలపై ప్రజలకు అవగాహన కల్పించనుంది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ వెట్టిచాకిరీని నిషేధించే



చట్టాలు అమల్లో ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు వెలుగులోకి వస్తున్నాయని తెలిపారు. వెట్టిచాకిరీకి గురైనవారిని గుర్తించడం, రక్షించడం, పునరావాసం కల్పించడం, అవసరమైన సహాయం అందించడం కోసం జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. వ్యవసాయం, ఇటుక బట్టీలు, చేపల పెంపకం, గనులు, క్వారీలతో పాటు ఇతర అసంఘటిత కార్మిక రంగాల్లో పనిచేస్తున్నవారికి ఈ ప్రచారం ద్వారా ప్రత్యేకంగా అవగాహన కల్పించనున్నారు. అప్పులు, ముందస్తు చెల్లింపులు, బలవంతం, బెదిరింపులు, మోసం లేదా పని ప్రదేశాన్ని విడిచి వెళ్లే స్వేచ్ఛను నిరోధించడం వంటి పరిస్థితుల వల్ల కార్మికులు వెట్టిచాకిరీలో చిక్కుకునే ప్రమాదం ఉందని అధికారులు తెలిపారు. వెట్టిచాకిరీ ఘటనల గురించి తెలిసినవారు లేదా బాధితులు టోల్‌ఫ్రీ సహాయ నంబర్ 080-69434343కు సమాచారం అందించాలని సూచించారు. ప్రజలకు అవగాహన సామగ్రిని అందించి, బాధితులను రక్షణ, సహాయ వ్యవస్థలతో అనుసంధానించేందుకు ఈ ప్రచారం దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ సహాయ కమిషనర్ బి. వేణుగోపాల్, మహిళా శిశు అభివృద్ధి శాఖ అధికారి సునంద, జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి, కార్మిక శాఖ సీనియర్ సహాయకుడు అబ్రహం, కె. నిహారికతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. తెలంగాణలోని మొత్తం 33 జిల్లాల్లో ఈ ప్రచార కార్యక్రమం కొనసాగనుంది.

## మండల అభివృద్ధి, గ్రామీణ సమస్యల పరిష్కారానికి అక్టోబర్ 14 న సమన్వయ సమావేశం




హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం అక్టోబర్ 13 ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ :మండల పరిధిలోని గ్రామ పంచాయతీల అభివృద్ధి, గ్రామీణ ప్రజల సమస్యల పరిష్కారం, గ్రామస్థాయి పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించే లక్ష్యంతో ఎల్కతుర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అక్టోబర్ 14, బుధవారం ఉదయం 11 గంటలకు మండల సమన్వయ సమావేశం నిర్వహించనున్నారు.ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి 45 రోజులకు ఒకసారి ఇటువంటి సమావేశాలు నిర్వహించి, గ్రామ పంచాయతీల్లో నెలకొన్న సమస్యలను గుర్తించడం, అభివృద్ధి కార్యక్రమాల అమలును సమీక్షించడం, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధిత శాఖల ద్వారా సమన్వయం పెంపొందించడం ఈ సమావేశం ప్రధాన ఉద్దేశం.ఈ సమావేశానికి ఎల్కతుర్తి మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి ఆదిరెడ్డి , మండల పరిషత్ అభివృద్ధి అధికారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపట్టనున్నారు. మండల పరిధిలోని గ్రామ పంచాయతీల సర్పంచులు, మండల స్థాయి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై చర్చించనున్నట్లు,ముఖ్యంగా ఎల్నినో ప్రభావంతో నీటి ఎద్దడి సమస్యలు ఉన్నందున వ్యవసాయ పంటలు, తాగు నీటి సమస్యలు వీటి పై ప్రధానంగా చర్చ జరిగే అవకాశం ఉంది.గ్రామాల్లో తాగునీరు,రహదారులు, పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామ పంచాయతీల పరిపాలనా సమస్యలు వంటి అంశాలపై సంబంధిత అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఆయా అంశాలు సమావేశంలో చర్చించి, వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఉంటుంది.కావున, సమావేశానికి ఆహ్వానించబడిన గ్రామ పంచాయతీ సర్పంచులు, సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్ణీత సమయానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల పరిషత్ అధికారులు కోరడమైనది

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్‌గా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





Mobile: 9000333666
Phone: 040-24602484, 24603718, 24602383
E-mail: bommaamahesh@gmail.com

TELANGANA PRADESH CONGRESS COMMITTEE
Gandhi Bhavan, Nampally, Hyderabad-500001.

B. MAHESH KUMAR GOUD M.L.C.
President

Date: 13-10-2026

ORDER

The following persons are hereby appointed as **Observers for the enrolment of graduate voters** in connection with the ensuing elections to the Telangana Legislative Council from the **Hyderabad–Ranga Reddy–Mahabubnagar and Warangal–Khammam–Nalgonda Graduates' Constituencies.**

The appointed Observers shall coordinate and consult with all concerned leaders and stakeholders across the respective districts and ensure that the enrolment of graduate voters is carried out effectively, in the true letter and spirit of the party's objectives.

These orders shall come into force with immediate effect.

B. Mahesh Kumar Goud

| Sl. No. | Combined District | Name of the Assembly Constituency | Name of the Assembly Coordinator |
|---|---|---|---|
| 1 | Hyderabad | 61-Jubilee Hills | Vallala Naveen Yadav |
| 2 | Hyderabad | 71-Secunderabad Cnt | Sri Ganesh |
| 3 | Hyderabad | 59 Amberpet | V Hanumantha Rao |
| 4 | Hyderabad | 70-Secunderabad | Gaddam Vinod Kumar |
| 5 | Hyderabad | 63-Nampally | Taher Bin Hamdan |
| 6 | Hyderabad | 60-Khairatabad | Danam Nagender |
| 7 | Hyderabad | 62-Santhnagar | Syed Azmattulah Hussaini |
| 8 | Hyderabad | 66-Charminar | Ameer Javed |
| 9 | Hyderabad | 65-Goshamahal | Obedullah Kothwal |
| 10 | Hyderabad | 69-Bahadurpura | Arikela Narsi Reddy |
| 11 | Hyderabad | 58-Malakpet | M.A. Faheem |
| 12 | Hyderabad | 57-Musheerabad | M. Anil Kumar Yadav |
| 13 | Hyderabad | 64-Karwan | Md Riaz |
| 14 | Hyderabad | 67-Chandrayangutta | Syed Nizamuddin |
| 15 | Hyderabad | 68-Yakutpura | Md. Waliullah Sameer |
| 16 | Rangareddy | 54-Pargi | Dr.T Rammohan Reddy |
| 17 | Rangareddy | 55-Vikarabad (SC) | Dr.Mallu Ravi |
| 18 | Rangareddy | 48-Ibrahimpatnam | Malreddy Ranga Reddy |
| 19 | Rangareddy | 56-Tandur | Manohar Reddy Buyyani |
| 20 | Rangareddy | 51-Rajendranagar | Medipally Satyam |
| 21 | Rangareddy | 52-Serilingampally | Aadi Srinivas |
| 22 | Rangareddy | 50-Maheswaram | K.Madan Mohan Rao |
| 23 | Rangareddy | 43-Medchal | Addanki Dayakar |
| 24 | Rangareddy | 53-Chevella (SC) | Dr.Kavvampally Satyanarayana |
| 25 | Rangareddy | 44-Malkajgiri | Mynampally Rohit Rao |
| 26 | Rangareddy | 49-LB Nagar | Balmor Venkat |
| 27 | Rangareddy | 45-Quthbullapur | Thota Laxmi Kantha Rao |
| 28 | Rangareddy | 47-Uppal | Makkan Singh Raj Thakur |
| 29 | Rangareddy | 46-Kukatpally | Patlolla Sarjeeva Reddy |
| 30 | Mahabubnagar | 74-Mahbubnagar | Srinivas Reddy Yennam |
| 31 | Mahabubnagar | 77-Makthal | Srihari Vakiti |
| 32 | Mahabubnagar | 81-Nagarkurnool | Kuchakulla Rajesh Reddy |
| 33 | Mahabubnagar | 85-Kollapur | Krishna Rao Jupally |
| 34 | Mahabubnagar | 84-Shadnagar | Kasulavada Shankaraiah |
| 35 | Mahabubnagar | 83-Kalwakurthy | Kasireddy Narayana Reddy |
| 36 | Mahabubnagar | 75-Jadcherla | Janampalli Anirudh Reddy |
| 37 | Mahabubnagar | 76-Devarkadra | Gavinolla Madhu Sudhan Reddy |
| 38 | Mahabubnagar | 82-Achampet (SC) | Dr.Vamshi Krishna |
| 39 | Mahabubnagar | 73-Narayanpet | Chitten Parnika Reddy |
| 40 | Mahabubnagar | 72-Kodangal | Anumula Thirupathi Reddy |
| 41 | Mahabubnagar | 79-Gadwal | Basavaraju Saraiah |
| 42 | Mahabubnagar | 80-Alampur (SC) | D.Rajeshwer Rao |
| 43 | Mahabubnagar | 78-Wanaparthy | T. Megha Reddy |

ఆర్.టి.ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ వనపర్తి జిల్లా ప్రతినిధి బాలరాజు 13 అక్టోబర్ 2026 మంగళవారం వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ బాధ్యతలు అప్పగించిన టి పి సి సిమహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా కోఆర్డినేటర్లను నియమించింది.ఇందులో భాగంగా వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని నియమించారు.టి పి సి సి అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్ ఈ మేరకు అక్టోబర్ 13న ఉత్తర్వులు జారీ చేశారు.పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు పార్టీ నాయకులు, సంబంధిత వర్గాలతో సమన్వయం చేసుకోవాలని ఆయన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఎమ్మెల్యే మేఘారెడ్డి. మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు

## ఉత్తమఉపాధ్యాయురాలికి ఎమ్మెల్యే జారె అభినందన...




అశ్వరావుపేట ఆర్ సి / అక్టోబర్ 13( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్):దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయురాలు మెచ్చు రాణి భర్త మెచ్చు వెంకటేశ్వరరావు గారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికై జిల్లాకు ఖ్యాతి తెచ్చారు.హైదరాబాద్ లో జీ తెలుగు ఆధ్వర్యంలో నిర్వహించిన గురు వందనం - 2026 విద్యా సదస్సు మరియు ఉపాధ్యాయపురస్కారాల కార్యక్రమంలో ఆమె ప్రశంసాపత్రంతో పాటు జ్ఞాపికను అందుకున్నారు. ఈ వేడుకకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ ప్రభుత్వ ముఖ్య సలహాదారు కె కేశవరావు, పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, శాసనసభ్యులు హరీష్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మంత్రులు, ప్రముఖులు విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ మెచ్చు రాణిని ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఉపాధ్యాయురాలు జిల్లా స్థాయిలో గుర్తింపు పొంది పురస్కారం అందుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్యను అందిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేయడంలో కీలక పాత్ర పోషించడం గర్వకారణంగా ఉందని తెలిపారు. మెచ్చు రాణి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దోషులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలి

### సిద్దిపేట జిల్లా రజక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌దీటి రాజు



మానకొండూరు అక్టోబర్ 13 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి :మెదక్ పట్టణం ఆటోనగర్ లో గల చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని సిద్దిపేట జిల్లా రజక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ దీటి రాజు ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి తెలంగాణ సమాజానికి ఎప్పటికీ ఆదర్శమని పేర్కొన్నారు. భూస్వామ్య పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజల హక్కుల కోసం ధైర్యంగా నిలబడిన వీరనారి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేయడం అత్యంత బాధాకరమైనహేయమైన చర్య అని అన్నారు.ఈ ఘటనకు పాల్పడిన దుండగులను పోలీసులు వెంటనే గుర్తించిసమగ్ర విచారణ జరిపి చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పోలీసు యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారుఅలాగే విగ్రహానికి తగిన రక్షణ కల్పించిదెబ్బతిన్న విగ్రహాన్ని పునరుద్ధరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారుచాకలి ఐలమ్మ కేవలం రజక సమాజానికే కాకుండాఅణగారిన వర్గాల ఆత్మగౌరవానికిమహిళా చైతన్యానికిసామాజిక న్యాయ పోరాటానికి ప్రతీక అని పేర్కొన్నారుఆమె విగ్రహాన్ని ధ్వంసం చేయడం ద్వారా ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయాలని చూస్తే రజక సమాజం సహించబోదని స్పష్టం చేశారు రజక సమాజం ఐక్యంగా ఉండి వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్తుందని తెలిపారుప్రజలందరూ సంయమనం పాటిస్తూ, దోషులకు చట్టపరంగా శిక్ష పడేలా పోలీసులకు సహకరించాలనిదీటి రాజు కోరారుద

## అంతర్జాతీయ పురస్కార గ్రహీత షహనాజ్ బేగం కు..పలు స్వచ్ఛంద సేవ సంస్థల వారు ఘన సన్మానం ...



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం అక్టోబర్ 13 ఆర్ టీ ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వాపురం మండలం, మంచికంటినగర్ లో గల ఆరిఫా, రోష్ని అండ్ రీమ వృద్ధాశ్రమాన్ని, పలు స్వచ్ఛంద సంస్థల స్థాపకులు మరియు కమిటీ సభ్యులు సందర్శించినారు. ఇంతటి అంతర్జాతీయ పురస్కారం అందుకున్న ఆశ్రమ నిర్వాహకురాన్ని సన్మానించడం తమకు ఎంతగానో సంతోషాన్ని కలిగించినట్లు స్వచ్ఛంద సేవ సంస్థల స్థాపకులు హర్షం వ్యక్తం చేసినారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులతో కలిసి కొంత సమయం గడిపినారు. ఈ కార్యక్రమంలో ... 'మొల్ల' స్వచ్ఛంద సంస్థ స్థాపకులు చెరుకుపల్లి ఉపేందర్ మాట్లాడుతూ,తమ సోదరి షహనాజ్ బేగం ను తాము 'నేనున్నాను' సంస్థ ద్వారా మొదటిసారి ఆశ్రమాన్ని సందర్శించినప్పుడు, వారు చేస్తున్న సేవలను చూసి, నేను కూడా ఏదైనా ఒక సంస్థను స్థాపించి అందులో అనేకమందికి సేవ చేయాలని భావన కలిగినదని. అదే తరుణంలో 'మొల్ల' స్వచ్ఛంద సంస్థ ను స్థాపించడం జరిగినదని, ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్న తమ సోదరి సమానులై నా షహనాజ్ బేగం .ఒక మహిళ అయినా సమాజంలో వస్తున్న మార్పులను మరియు ఒడిదుడుకులను సమర్థవంతంగా ఎదుర్కొని, నిలబడి ఈరోజు పినపాక నియోజకవర్గంకే కాకుండా మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకె ఆదర్శ మహిళగా నిలిచినందుకు, మరియు అంతర్జాతీయ శాంతి ప్రతిభ పురస్కారం పొందినందుకు, అన్ని స్వచ్ఛంద సంస్థలు కలిసి వచ్చి ఆశ్రమ నిర్వాహకురాలికి సన్మానం చేయడం. మాకు మాత్రమే దక్కిన అదృష్టంగా సంతోషం వ్యక్తం చేసినారు. ఇదే కార్యక్రమంలో 'ఆ నలుగురు' స్వచ్ఛంద సంస్థ స్థాపకులు ..గుర్రం శ్రీనివాస్ మాట్లాడుతూ, షైనాజ్ బేగం చేస్తున్న సేవలు వర్ణనాతీతం అని ఒక కుటుంబాన్ని పోషించడానికి ఎన్నో కష్ట నష్టాలను భరించవలసి వస్తుందని ఇంత మందిని చేరదీసి అమ్మలా ఆదుకుంటూ ఈ వయసులో మంచానికి పరిమితమైన వృద్ధులను కంటిపాపలా చూసుకోవడం, వారికి సేవలు చేయడం, భగవంతుడికి సేవ చేయడానికి సమాన మని, ఇంకా మన సమాజంలో మానవత విలువలు మరవకుండా నేనున్నాను అంటూ తన ఆశ్రమంలో నిరాధారణకు గురి అయిన వారికి సేవలందించడం చాలా సంతోషకరమైన విషయం అని ఇంకా మరెన్నో పురస్కారాలు ఆశ్రమ నిర్వాహకురాలు షహనాజ్ బేగం అందుకోవాలని సంతోషం వ్యక్తపరచినరు. ఈ కార్యక్రమంలో....ఇంకా గాన మయూరి మరియు లింకా బుక్ అవార్డు గ్రహీతసింగర్ పూజారి జ్యోతి తన పాటలతో ఆశ్రమంలో నూ వృద్ధులను ఎంతగానో సంతోష పెట్టినారు. అనంతరం ఆశ్రమం నిర్వాహకురాలు షహనాజ్ బేగం ను శాలువాతో ఘనంగా సన్మానించినారు ఈ కార్యక్రమంలో 'మొల్ల' స్వచ్ఛంద సంస్థ స్థాపకులు చెరుకుపల్లి ఉపేందర్. 'ఆ నలుగురు' సంస్థ స్థాపకులు గుర్రం శ్రీనివాస్. 'మొల్ల' సంస్థ ప్రధాన కార్యదర్శి ఉప్పాడి అనిత. కంకిటి లక్ష్మణ్. సంస్థ కార్యదర్శి మరియు మణుగూరు మండల బీసీ సంఘం అధ్యక్షులు పెనుగండి సాంబశివరావు. సంస్థ కార్యదర్శి మేకల జోష్ణ. జ్యోతి ఈవెంట్స్ పూజారి జ్యోతి. మరియు ఆశ్రమ నిర్వాహకులు షైనాజ్ బేగం మెహరాజ్ దంపతులు పాల్గొన్నారు.

## భోగాపురంలో మహిళా వనరుల కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి

### మహిళా సాధికారత, హక్కుల పరిరక్షణకు కేంద్రం దోహదం -- ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడమే లక్ష్యం




నెల్లిమర్ల నియోజకవర్గం అక్టోబర్ 13 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్)నెల్లిమర్ల నియోజకవర్గం భోగాపురం మండలంలో ఏర్పాటు చేసిన మహిళా వనరుల కేంద్రాన్ని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ప్రారంభించారు. మహిళల సాధికారత, హక్కుల పరిరక్షణ, ఆర్థిక స్వావలంబనను ప్రోత్సహించడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఉపాధి అవకాశాలపై మహిళలకు అవగాహన కల్పించేందుకు ఈ కేంద్రం కీలకంగా ఉపయోగపడుతుందని ఆమె



సూచించారు. కూటమి ప్రభుత్వం మహిళల సంక్షేమం, భద్రత, ఆర్థిక స్వావలంబనకు ప్రాధాన్యతనిస్తూ వివిధ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. మహిళలు తమ కుటుంబాల అభివృద్ధిలోనే కాకుండా సమాజ ప్రగతిలోనూ కీలక పాత్ర పోషిస్తున్నారని, వారికి సరైన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం అందిస్తే మరింత ఉన్నత స్థాయికి చేరుకోగలరని పేర్కొన్నారు.మహిళా వనరుల కేంద్రం ద్వారా ప్రభుత్వ పథకాల వివరాలు తెలుసుకోవడం, ఉపాధి అవకాశాలపై మార్గదర్శకత్వం పొందడం, మహిళా హక్కులకు సంబంధించిన అంశాలపై అవగాహన పెంపొందించుకోవడం వంటి ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. మహిళలు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని తమకు అందుబాటులో

తెలిపారు.మహిళలు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు అవసరమైన సమాచారం, మార్గదర్శకత్వం అందుబాటులో ఉండటం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మహిళల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాల ప్రయోజనాలను అర్హులైన మహిళలకు చేరవేయడంలో మహిళా వనరుల కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. మహిళలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు, అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని ఉన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి అవకాశాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.భోగాపురం మండలంలో మహిళల అభ్యున్నతికి ఈ కేంద్రం ఉపయోగపడుతూ, వారు ఆర్థికంగా స్వతంత్రంగా ఎదగడానికి, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగడానికి దోహదం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సోమశిల లో టూరిజం చాలా బాగుంది పోలవరం(జనసేన) ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



చిన్నంబావి అక్టోబర్ 13( ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్)-:ఎమ్మెల్యే దంపతులకు టూరిజం అభివృద్ధి గురించి వివరించిన జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహాలిసంగమేశ్వరం ఆలయాన్ని నదిలో నుంచే విక్షించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు దంపతులు,కొల్లాపూర్ మండలం సోమశిల క్షేత్రాన్ని మంగళవారం రోజున ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజుదంపతులు సందర్శించారు. టూరిజం బోటింగ్ లో జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ తో కలిసి కృష్ణనది లో ఉన్న సంగమేశ్వర ఆలయాన్ని విక్షించి ఆలయ చరిత్ర గురించి అడిగి తెలుసుకున్నారు.టూరిజం పరంగా సోమశిల గ్రామం చాలా అభివృద్ధి చెందింది అని వారు అన్నారు.అనంతరం ఏకో పార్క్ నుంచి వాచ్ టవర్ దగ్గరికి వారిని తీసుకెళ్లి అక్కడి నుంచి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో జరుగుతున్న టూరిజం అభివృద్ధి గురించి వారికి వివరించడం జరిగింది.ం

## దసరా ఉత్సవాల్లో యువత డ్రగ్స్ మత్తుకు దూరంగా ఉండాలి ఎస్ఐ జి నవీన్ కుమార్



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 13(ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ) జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు దసరా ఉత్సవాల్లో భాగంగా యువతకు డ్రగ్స్ మత్తు



పదార్థాలపై అవగాహన కల్పిస్తూ వాటికి దూరంగా ఉంచాలని ఉద్దేశంతో మెట్పల్లి డిఎస్పి ఎ రాములు మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సురేష్ బాబు ఆలోచనల భాగంగా ఈరోజు ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఇబ్రహీంపట్నం మండల గ్రామాల యువత కోసం ఇబ్రహీంపట్నం మండల పోలీసు వారి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం పోలీస్ క్రికెట్ లీగ్ ని ఇబ్రహీంపట్నం ఎస్సై జి నవీన్ కుమార్ ప్రారంభించారు ఇట్టి క్రికెట్ లీగ్ లో ఇబ్రహీంపట్నం పోలీస్ వారు కూడా ఆడుతారని ఇబ్రహీంపట్నం ఎస్సై జి నవీన్ కుమార్ తెలిపారు

## ములుగు బాలికల కబడ్డీ జట్టుకు ఎస్పీ అభినందనలు

క్రీడాకారులకు ప్రోత్సాహం.. జాతీయస్థాయి క్రీడాకారులకు ఘన సన్మానం



ములుగు అక్టోబర్ 13 (ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో నిర్వహించిన 52వ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ కబడ్డీ ఛాంపియన్‌షిప్‌లో ములుగు జిల్లా బాలికల జట్టు ప్రతిభ కనబరిచింది. టోర్నీలో రన్నరప్‌గా నిలిచిన బాలికలు, ప్రీ క్వార్టర్ ఫైనల్‌లో ఖమ్మం జట్టుతో హోరాహోరీగా తలపడి కేవలం ఒక్క పాయింట్ తేడాతో ఓటమి పాలయ్యారు. అయినప్పటికీ, వారి పోరాట పటిమను పలువురు అభినందించారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి పోలేపాక జనార్దన్, అసోసియేషన్ సభ్యులు జిల్లా ఎస్పీ సుధీర్ ఆర్. కేకన్‌ను కలిసి క్రీడాకారుల ప్రదర్శనను వివరించారు. బాలికల ఆటతీరును ఎస్పీ అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు తన సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. జాతీయస్థాయిలో పాల్గొన్న జోగు శేష, జాతీయ బాలికల కబడ్డీ శిబిరానికి ఎంపికైన పరమేశ్వరిని శాలువాలతో సన్మానించి, క్రీడాకారులకు ధ్రువపత్రాలు అందజేశారు. క్రీడాకారులకు క్రీడా సామగ్రి అందించిన పత్తిపల్లి ఉపసర్పంచ్ పోరిక బద్రు నాయక్‌ను కూడా శాలువాతో సత్కరించి అభినందించారు. క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ఎస్పీకి ములుగు జిల్లా కబడ్డీ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపింది.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



సత్తుపల్లి ఆర్సీ /అక్టోబర్ 13(ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్ ): ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం సత్తుపల్లి క్యాంపు కార్యాలయంలో జరిగింది. సత్తుపల్లి పట్టణ, మండలం మరియు వేంసూరు మండల ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో బీఆర్ఎస్



రాష్ట్ర నాయకులు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించిన అభ్యర్థి విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో, అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రైవేట్ ఉపాధ్యాయులను ఆదుకుని అండగా నిలిచింది కేసీఆర్ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ఉద్యోగులు,ఉపాధ్యాయులు, పట్టభద్రుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడేకరువుపరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కరువు మండలాల ప్రకటన, ఉపాధి హామీ పనిదినాల పెంపు వంటి హామీలను అమలు చేసి రైతులు, గ్రామీణ ప్రజలకు అండగా నిలవాలని కోరారు.రాష్ట్రంలో బొగ్గు ఉత్పత్తి జరుగుతున్నప్పటికీ కేటీపీఎస్, మణుగూరు థర్మల్ విద్యుత్ కేంద్రాల ద్వారా విద్యుత్ ఉత్పత్తిని సమర్థవంతంగా నిర్వహించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని అన్నారు. సింగరేణి బొగ్గు వ్యవహారంపై వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.పట్టభద్రులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులను నేరుగా కలిసి వారి సమస్యలు తెలుసుకుంటూ, పార్టీ విధానాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు సూచించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్నంబావి మండలనికి సాగు నీరు విడుదలకై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల ధర్నా ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్ష వర్ధన్ రెడ్డి



చిన్నంబావి అక్టోబర్ 13 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్)-:వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలోని మండల బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలో ముఖ్య కూడలిలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుచున్నది. రైతులకు నీళ్లు ఇవ్వకుండా పంటలు ఎండుతున్న పట్టించుకోని అధికారులు, ప్రభుత్వం, చిన్నంబావి మండలంలో పంటలు ఎండుతున్న పట్టించుకోని ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులకు నీళ్లు అందించి ఎండుతున్న పంటలను కాపాడాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు చిన్నంబావి మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మండల మాజీ, తాజా ప్రజా ప్రతి నిధులు పాల్గొంటున్నారు. కావున మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలి. మండలంలోని నీళ్ళు అందక ఎండుతున్న పంటల రైతులందరూ కూడా ధర్నా కార్యక్రమానికి విచ్చేయవలసిందిగా అదే విధంగా గ్రామ, గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు రైతులు తప్పకుండా ఈ కార్యక్రమనికి హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి రైతులకు నీళ్లు వచ్చేంత వరకు పోరాడేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## అశ్వాపురం మండల పరిధిలో చేయూత పెన్షన్ల ధ్రువీకరణ: అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరగాలి

### గ్రామ పంచాయతీలో లబ్ధిదారుల ఇళ్లను సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి అనూష



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం అక్టోబర్ 13 ఆర్ టీ ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత పింఛన్ల పంపిణీలో భాగంగా అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకం అందేలా పారదర్శకంగా పరిశీలన ప్రక్రియ పూర్తి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) అనూష అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని ఆమెర్ధ, రామచంద్రాపురం ,మొండికుంట , చింతిర్యాల గ్రామ పంచాయతీ ల్లో కొనసాగుతున్న చేయూత పెన్షన్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి వారి



ధ్రువీకరణ పత్రాలను, అర్హతలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వితంతువులు, దివ్యాంగులతో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ---అర్హులైన నిరుపేదలకు పింఛన్లు అందేలా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ?క్షేత్రస్థాయి పరిశీలనలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా నిబంధనల ప్రకారం పత్రాల పరిశీలన పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఎవరైనా అర్హులు సాంకేతిక లేదా ధ్రువపత్రాల సమస్యల వల్ల ఇబ్బంది పడకుండా సహాయం అందించాలని ఆదేశించారు. రామచంద్రాపురం గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మిస్తున్న వివో భవన పనుల పురోగతిని పరిశీలించి, నిర్మాణానికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు, గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, పారిశుధ్య కార్యక్రమాల అమలుపై సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈరోజు అశ్వాపురం మండలం లో చేయూత పెన్షన్ల వెరిఫికేషన్ కు విచ్చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా పంచాయతీ అధికారి మరియు జిల్లా టూరిజం డెవలప్మెంట్ ఆఫీసర్ అనూష గారిని కలిసి వినతి పత్రం అందజేసిన మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య..కాకతీయుల కాలం నాటి నిర్మించిన తుమ్మలచెరువు పర్యాటక రంగంగా తీర్చిదిద్దడానికి అన్ని విధాలుగా అనుకూలంగా ఉంటుందని అలాగే తుమ్మలచెరువుకు రోడ్డు సౌకర్యం, అలుగుతూము దగ్గర హై లెవెల్ బ్రిడ్జి, స్టీమర్లు పర్యాటకుల కొరకు ఘాట్ నిర్మాణం,గెస్ట్ హౌస్ నిర్మాణం, కూర్చోవడానికి బల్లలు ఏర్పాటు తదితర పర్యాటక రంగానికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఈరోజు కోరనైనది. తుమ్మలచెరువు పర్యాటక రంగంగా అభివృద్ధి చేయడానికి డిపిఓడ టూరిజం అభివృద్ధి అధికారిని సానుకూలంగా స్పందించి తన వంతు కృషి చేస్తానని అన్నారు.....ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం సర్పంచ్ బురెడ్డి స్వాతి, పంచాయతీ కార్యదర్శి తౌఫిక్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో), ముత్యాలరావు గారు,ఆమెర్ధ గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేందర్, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల సంక్షేమానికి కీలక నిర్ణయాలు..

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపిన పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు

### కార్మికుల ఆదాయపు పన్ను భారం తగ్గించే నిర్ణయం చారిత్రాత్మకం -- ఎన్నో ఏళ్ల కల నెరవేరే దిశగా అడుగులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం అక్టోబర్ 13 ఆర్ టీ ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధిహైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి ఆధ్వర్యంలో సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న కీలక నిర్ణయాలపై పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతూ, వారి ఆర్థిక భద్రత, ఉద్యోగ భద్రత, వైద్య సదుపాయాలు, గృహ వసతి తదితర అంశాలపై సానుకూల నిర్ణయాలు తీసుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సింగరేణి కార్మికుల సంక్షేమానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలను ప్రకటించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా కార్మికులు ఎదురుచూస్తున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం కార్మిక కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తుందని తెలిపారు. సింగరేణి కార్మికుల ఆదాయపు పన్నుపై కీలక నిర్ణయం...సింగరేణి కార్మికులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఆదాయపు పన్ను సమస్యపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కార్మికులకు పెద్ద ఊరటనిస్తుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. సింగరేణి సంస్థలోని ఉద్యోగులకు చెల్లిస్తున్న విధంగానే కార్మికులందరికీ కూడా సంస్థ నుంచే ప్రభుత్వానికి ఆదాయపు పన్ను చెల్లించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు ఆదేశించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దీర్ఘకాలంగా కార్మికులను ఆర్థికంగా ప్రభావితం చేస్తున్న ఈ అంశంపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవడం స్వాగతించదగినదని పేర్కొన్నారు. కార్మికుల వేతనాలపై పడుతున్న ఆదాయపు పన్ను భారాన్ని తగ్గించే ఈ నిర్ణయం అమలుతో వారికి ఆర్థికంగా ప్రయోజనం కలుగుతుందని, వారి కుటుంబాలకు మరింత భరోసా లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న తమ సమస్యకు పరిష్కారం లభించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడంపై సింగరేణి కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. 15 రోజుల్లో పెండింగ్ కారుణ్య నియామకాలు పూర్తి...సింగరేణిలో పెండింగ్‌లో ఉన్న సుమారు 250 నుంచి 300 మంది ఆధారిత ఉద్యోగుల నియామక ప్రక్రియను 15 రోజుల్లో పూర్తి చేసి, అర్హులకు నియామక ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం కార్మిక కుటుంబాలకు ఊరటనిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఉద్యోగుల పేర్లలో మార్పులు, ఇతర వివరాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సుమారు 136 దరఖాస్తులను మానవీయ కోణంలో పరిశీలించి అర్హులకు న్యాయం చేయాలని నిర్ణయించడం అభినందనీయమన్నారు. కరోనా సమయంలో లేదా ఇతర పరిస్థితుల్లో అనధికారిక గైర్హాజరు కారణంగా ఉద్యోగాలు కోల్పోయిన అర్హులైన కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి, నిబంధనల ప్రకారం తిరిగి ఉద్యోగాల్లో చేరేందుకు ఒకసారి అవకాశం కల్పించే నిర్ణయం కార్మిక కుటుంబాలకు భరోసానిస్తుందని పేర్కొన్నారు. కార్మికుల సొంతింటి కల సాకారం దిశగా చర్యలు..సింగరేణి సంస్థకు సంబంధించిన భూముల విషయంలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు స్వాగతించదగినవని ఎమ్మెల్యే తెలిపారు. సింగరేణికి సంబంధించిన 5,774 ఎకరాల భూములను రెవెన్యూ శాఖకు అప్పగించగా, అందులో సుమారు 4,500 ఎకరాలను గతంలో పేదలకు పంపిణీ చేసినట్లు సమావేశంలో వివరించారని పేర్కొన్నారు. మిగిలిన సుమారు 1,250 ఎకరాల్లో జీవో నంబర్ 76 ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలు అందించే ప్రక్రియను వేగవంతం చేయడం, నెల రోజుల్లో అర్హుల జాబితాను సిద్ధం చేసి తదుపరి చర్యలు చేపట్టడం పేదలకు ప్రయోజనం చేకూరుస్తుందని తెలిపారు. అలాగే సింగరేణి పరిధిలో వినియోగంలో లేని భూములను గుర్తించి, ఉద్యోగులు, కార్మికుల కోసం 'నెహ్రూ హౌసింగ్ కాలనీలు' ఏర్పాటు చేయడం ద్వారా పదవీ విరమణ సమయానికి ప్రతి కార్మికుడికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యాన్ని సాధించవచ్చని పేర్కొన్నారు. శిథిలావస్థకు చేరిన పాత క్వార్టర్ల స్థానంలో కొత్త గృహాలను నిర్మించాలనే ఆలోచన కూడా కార్మికుల నివాస సమస్యల పరిష్కారానికి తోడ్పడుతుందని తెలిపారు. కార్మికులకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు..సింగరేణి ఏరియా ఆసుపత్రుల్లో నిపుణులు, సూపర్ స్పెషలిస్టు వైద్యులను నియమించడం, అత్యవసర వైద్య సేవలను మెరుగుపరచడం, గుండె సంబంధిత చికిత్సలు, క్యాథ్ ల్యాబ్ వంటి ఆధునిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలనే నిర్ణయం కార్మికులకు ఎంతో ఉపయోగకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లోని గ్రామాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం వల్ల కార్మిక కుటుంబాలతోపాటు స్థానిక ప్రజలకు కూడా ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. దసరా బోనస్‌తో కార్మిక కుటుంబాలకు ఆర్థిక భరోసా..సింగరేణి సంస్థ సాధించిన లాభాల్లో 34 శాతం వాటాను శాశ్వత ఉద్యోగులకు దసరా బోనస్‌గా చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించడం కార్మికుల శ్రమకు తగిన గుర్తింపునివ్వడమేనని ఎమ్మెల్యే అన్నారు. అర్హులైన ప్రతి శాశ్వత ఉద్యోగికి సగటున రూ.1,53,912 బోనస్ అందించనున్నట్లు ప్రకటించడం, కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5,500 చొప్పున బోనస్ ఇవ్వడం కార్మిక కుటుంబాలకు ఆర్థికంగా తోడ్పడుతుందని తెలిపారు. కార్మికుల భద్రత కోసం ప్రతి ఆరు నెలలకు ఒకసారి సేఫ్టీ కిట్లు అందించడం, ప్రమాద బీమా సదుపాయాలను పటిష్టం చేయడం, కాంట్రాక్టు కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యతనివ్వడం వంటి చర్యలు కార్మికుల భద్రతకు మరింత భరోసా కల్పిస్తాయని పేర్కొన్నారు. సింగరేణి ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు..సింగరేణి కాలనీల్లో తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, సంస్థ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లు, ఆసుపత్రులు, ఇతర ప్రభుత్వ భవనాలకు సోలార్ విద్యుత్ సదుపాయాలు కల్పించడం వంటి నిర్ణయాలు ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడతాయని ఎమ్మెల్యే తెలిపారు. సింగరేణి అధికారులకు పనితీరు ఆధారిత ప్రోత్సాహక వేతనం కల్పించే అంశం కూడా సంస్థలో పని సామర్థ్యాన్ని పెంపొందించేందుకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల ఆదాయపు పన్ను సమస్య నుంచి కారుణ్య నియామకాలు, ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణం, వైద్య సదుపాయాలు, బోనస్, ఉద్యోగ భద్రత వరకు అనేక అంశాలపై ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకోవడం కార్మిక సంక్షేమం పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. కార్మికులు, ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించడంతోపాటు సింగరేణి సంస్థను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్న ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికి, సంబంధిత మంత్రులకు, అధికారులకు, సింగరేణి యాజమాన్యానికి ఆయన మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, వారి కుటుంబాల ఆర్థిక భద్రత, సింగరేణి ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## అరచేతిలోనే గ్రామ పంచాయతీ లెక్కలు

### 'మేరీ పంచాయత్' యాప్‌తో నిధులు, ఖర్చులు, అభివృద్ధి పనుల వివరాలు తెలుసుకునే అవకాశం

### గ్రామ పాలనలో పారదర్శకతకు డిజిటల్ వేదిక -- ప్రజల భాగస్వామ్యంతోనే జవాబుదారీతనం




జుక్కల్ అక్టోబర్ 13 ( ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) : గ్రామ పంచాయతీలకు వచ్చే ప్రభుత్వ నిధులు, చేపడుతున్న అభివృద్ధి పనులు, వాటికి చేస్తున్న ఖర్చుల వివరాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మేరీ పంచాయత్' యాప్ కీలకంగా ఉపయోగపడుతోంది. గ్రామీణ స్థానిక సంస్థల పాలనలో పారదర్శకతను పెంచడంతోపాటు, ప్రజలు తమ గ్రామ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన పెంచుకునేందుకు ఈ యాప్ అవకాశం కల్పిస్తోంది.భారత రాజ్యాంగంలోని 73వ సవరణ ద్వారా గ్రామ పంచాయతీలకు రాజ్యాంగబద్ధమైన గుర్తింపు లభించింది. ఈ నేపథ్యంలో గ్రామస్థాయిలో ప్రజాస్వామ్య వికేంద్రీకరణను బలోపేతం చేయడానికి డిజిటల్ సాంకేతికతను వినియోగించుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ దిశగా 'మేరీ పంచాయత్' యాప్ ద్వారా గ్రామ పాలనకు సంబంధించిన పలు వివరాలను పౌరులు తెలుసుకోవచ్చు.నిధులు.. ఖర్చులపై అవగాహనయాప్‌లో తమ గ్రామ పంచాయతీని ఎంచుకోవడం ద్వారా అందుబాటులో ఉన్న వివరాల ఆధారంగా పంచాయతీ ప్రజాప్రతినిధులు, అధికారుల సమాచారం, ప్రభుత్వ పథకాల ద్వారా వచ్చిన నిధులు, అభివృద్ధి పనుల వివరాలు, వాటికి సంబంధించిన ఖర్చులను పరిశీలించవచ్చు. రహదారులు, వీధి దీపాలు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల పనుల వివరాలు అందుబాటులో ఉంటే వాటిని కూడా పరిశీలించే అవకాశం ఉంటుంది.ప్రజా నిధులు ఏయే పనులకు వినియోగిస్తున్నారనే విషయంపై పౌరులకు అవగాహన పెరగడం వల్ల గ్రామ అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణలో ప్రజల భాగస్వామ్యం పెరుగుతుంది. అయితే యాప్‌లో కనిపించే సమాచారం అందుబాటులో ఉన్న అధికారిక డిజిటల్ రికార్డుల మేరకు ఉంటుందని ప్రజలు గుర్తించాలి.గ్రామసభల్లో ప్రజల భాగస్వామ్యంగ్రామసభలు గ్రామస్థాయి ప్రజాస్వామ్యంలో కీలక పాత్ర పోషిస్తాయి. గ్రామ అభివృద్ధి అవసరాలు, స్థానిక సమస్యలు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ప్రజలు తమ అభిప్రాయాలను వెల్లడించేందుకు గ్రామసభలు వేదికగా నిలుస్తాయి. యాప్‌లో గ్రామసభలకు సంబంధించిన నోటీసులు, సమావేశాల వివరాలు అందుబాటులో ఉంటే వాటిని తెలుసుకొని ప్రజలు ముందస్తుగా సిద్ధమయ్యే అవకాశం ఉంటుంది.గ్రామసభల్లో చురుకుగా పాల్గొనడం, అభివృద్ధి పనులపై ప్రశ్నించడం, ప్రజా అవసరాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా గ్రామ పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయవచ్చు.సమస్యల పరిష్కారానికి డిజిటల్ మార్గం యాప్‌లో అందుబాటులో ఉన్న ఫిర్యాదు సదుపాయాలను ఉపయోగించి పౌరులు తమ గ్రామానికి సంబంధించిన సమస్యలను సంబంధిత వ్యవస్థ దృష్టికి తీసుకెళ్లవచ్చు. ఫిర్యాదుల నమోదు, వాటి స్థితి తెలుసుకునే సదుపాయాలు అందుబాటులో ఉన్నప్పుడు సమస్యల పరిష్కార ప్రక్రియను పర్యవేక్షించడం సులభమవుతుంది. అయితే ప్రతి ఫిర్యాదుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య, పరిష్కార గడువు లేదా చర్యల వివరాలు ఉంటాయని ముందుగా భావించకుండా, యాప్‌లోని సంబంధిత సదుపాయాలను పరిశీలించాలి.సమాచార హక్కుకు తోడ్పాటు'మేరీ పంచాయత్' యాప్‌లో లభించే సమాచారం ప్రజలకు పాలనపై అవగాహన పెంచేందుకు ఉపయోగపడుతుంది. అయితే యాప్‌లో సమాచారం అందుబాటులో లేకపోయినా, అసంపూర్ణంగా ఉన్నా లేదా ధృవీకరించిన రికార్డులు అవసరమైనా సమాచార హక్కు చట్టం--2005 ప్రకారం సంబంధిత ప్రజా సమాచార అధికారిని సంప్రదించే అవకాశం పౌరులకు ఉంటుంది.గ్రామ పంచాయతీల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెరగాలంటే డిజిటల్ వేదికలను వినియోగించుకోవడంతోపాటు గ్రామసభలు, సామాజిక తనిఖీలు, చట్టబద్ధమైన సమాచార హక్కులను కూడా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. ప్రజల చైతన్యం, అధికారుల బాధ్యతాయుతమైన పనితీరు కలిసినప్పుడే గ్రామాభివృద్ధి మరింత సమర్థవంతంగా ముందుకు సాగుతుంది.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు పది శాతం లాభాల వాటా ప్రకటించాలి

### కేవలం రూ. ఐదు వేల ఐదు వందలు ప్రకటించడం అన్యాయం

### ప్రభుత్వం, యాజమాన్యం పునరాలోచించాలి: అమరపూడి శరత్ డిమాండ్



సత్తుపల్లి ఆర్సీ /అక్టోబర్ 13(ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్ ): సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కేవలం ఐదు వేల ఐదు వందల రూపాయల లాభాల వాటా ప్రకటించి చేతులు దులుపుకోవడం సరైంది కాదని, ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం పునరాలోచించి కాంట్రాక్టు కార్మికులకు నికర లాభాల్లో పది శాతం వాటా ప్రకటించాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం ప్రాంత అధ్యక్షుడు అమరపూడి శరత్ డిమాండ్ చేశారు.సింగరేణి సంస్థలో శాశ్వత కార్మికులతో సమానంగా కాంట్రాక్టు కార్మికులు కూడా పనిచేస్తూ సంస్థ లాభాల్లో కీలక భాగస్వాములవుతున్నారని ఆయన పేర్కొన్నారు. అయినప్పటికీ కాంట్రాక్టు కార్మికుల పట్ల వివక్ష చూపడం తగదన్నారు. ఒక శాశ్వత కార్మికుడికి చెల్లించే వేతనంతో సుమారు పది మంది కాంట్రాక్టు కార్మికులను నియమించుకొని వారి శ్రమను వినియోగించుకోవడం వల్లే సంస్థకు లాభాలు వస్తున్నాయని పేర్కొన్నారు. సంస్థ అభివృద్ధి, లాభాల్లో కీలక పాత్ర పోషిస్తున్న కాంట్రాక్టు కార్మికులను విస్మరించడం అన్యాయమన్నారు.సింగరేణికి రూ.1,754 కోట్ల నికర లాభం వచ్చినట్లు యాజమాన్యం, ప్రభుత్వం ప్రకటించాయని శరత్ తెలిపారు. శాశ్వత కార్మికులకు నికర లాభాల్లో 34 శాతం వాటా కింద ఒక్కొక్కరికి రూ.1,53,912 ప్రకటించడం సంతోషకరమే అయినప్పటికీ, కాంట్రాక్టు కార్మికులకు మాత్రం కేవలం రూ.5,500 ప్రకటించడం అన్యాయమన్నారు.ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం ఇప్పటికైనా పునరాలోచించి సంస్థ లాభాల్లో కీలక పాత్ర పోషిస్తున్న కాంట్రాక్టు కార్మికులకు నికర లాభాల్లో పది శాతం వాటా ప్రకటించి న్యాయం చేయాలని అమరపూడి శరత్ డిమాండ్ చేశారు.

# వనితా మైత్రి పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

### తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పిన వేడుకలు



కరీంనగర్, అక్టోబర్ 13 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్:తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని కరీంనగర్‌లోని వనితా మైత్రి పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ సిబ్బంది సంప్రదాయబద్ధంగా రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, పండుగ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, మహిళల ఐక్యతకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని నిర్వహించిన ఈ వేడుకలు సందడిగా సాగాయి.సాంప్రదాయ పద్ధతుల్లో బతుకమ్మలను పేర్చి, పండుగ విశిష్టతను చాటిచెప్పారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంతో పాటు మహిళల్లో ఐక్యత, సంతోషం, సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందించడంలో బతుకమ్మ వంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనిత మైత్రి పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ కె. విజయలక్ష్మి, డాక్టర్ నిహారిక, ప్రాజెక్టు మేనేజర్ సంపత్, ఎం ఒ ఈ రాజు,జి ఎన్ ఎం విజయ,ఓ ఆర్ డబ్ల్యు ఎస్ నీలిమ, స్వప్న, సతీష్, ఇ ఎస్ స్వప్న ప్రమీల నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# శ్రామిక రాజ్య స్థాపనకు విప్లవ కమ్యూనిస్టు పార్టీ అవసరం

### కార్మిక, రైతాంగ వర్గ ప్రయోజనాలే లక్ష్యంగా పోరాడాలి

### మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు కె. రమ, ఎం. కృష్ణ




సత్తుపల్లి ఆర్సీ /అక్టోబర్ 13(ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్ ): కార్మిక, రైతాంగ వర్గ ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేసే సరైన మార్క్సిస్టు సిద్ధాంతం కలిగిన విప్లవ కమ్యూనిస్టు పార్టీ అవసరమని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ కేంద్ర కమిటీ నాయకురాలు కె. రమ అన్నారు. మంగళవారం సత్తుపల్లిలో పార్టీ రాష్ట్ర నాయకులు జి. రామయ్య, ముద్దా బిక్షం అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతుల్లో మూడో రోజు ఆమె, ఎం. కృష్ణ ప్రసంగించారు. కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం, పని విధానం, వర్గం--కులంపై శాస్త్రీయ దృక్పథం అనే అంశాలపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ శిక్షణ తరగతులకు రాష్ట్రంలోని 15 జిల్లాల నుంచి 200 మంది కార్యకర్తలు హాజరయ్యారు.ఈ సందర్భంగా కె. రమ, ఎం. కృష్ణ మాట్లాడుతూ పాత నిరంకుశ వర్గ పాలనను కూలదోసి, నూతన రాజ్య యంత్రాంగాన్ని ఏర్పాటు చేసినప్పుడే శ్రామిక రాజ్య స్థాపనసాధ్యమవుతుందని పేర్కొన్నారు. సోషలిస్టు రాజ్య స్థాపన కోసం దేశంలోని కమ్యూనిస్టు పార్టీలన్నీ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీల మధ్య సిద్ధాంతపరమైన ఐక్యత అత్యంత ముఖ్యమని, అది లేనప్పుడు ముఠాలు ఏర్పడే ప్రమాదం ఉందని తెలిపారు. ఆచరణ, చర్చల ద్వారానే ఐక్యత సాధ్యమవుతుందని సూచించారు.భారతదేశంలో అనాదిగా కొనసాగుతున్న వర్ణ వ్యవస్థ కారణంగా వృత్తుల ఆధారంగా కుల వ్యవస్థ ఏర్పడిందని వారు పేర్కొన్నారు. కుల వ్యవస్థ కారణంగా కొన్ని వర్గాల ప్రజలకు ఆస్తి హక్కులు దూరమయ్యాయని తెలిపారు. కులాన్ని వర్గ వ్యవస్థలో ఒక భాగంగా చూడాలని అన్నారు. పాలకులు కులం, మతం పేరుతో శ్రామిక వర్గ ప్రజలను విడదీస్తున్నారని విమర్శించారు. పారిశ్రామికీకరణ అభివృద్ధి చెందే క్రమంలో ఉత్పత్తి సంబంధాల్లో వచ్చే మార్పుల ద్వారానే కుల వ్యవస్థ నిర్మూలన సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, గుమ్మడి నరసయ్య, కెచ్చల రంగారెడ్డి, గోకినేపల్లి వెంకటేశ్వరరావు, సీవై పుల్లయ్య, ఆవుల అశోక్, కె. కల్పన, జి. లలిత, కూకలకుంట రవి, అమర్లపూడి రాము, జి. ప్రభాకర్, నూపా భాస్కర్, గంటా శ్రీనివాసరావు, లాజర్, అమర్లపూడి శరత్, కాటినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# దేవరాజు కళ్యాణి కనిపించడం లేదు సమాచారం అందించగలరు

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు అక్టోబర్ 13 ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ నేను అనగా దేవరాజు లక్ష్మీ భర్త రామచంద్రర్, వయసు 38 సంవత్సరాల, కులం ఎస్టి ఎరుకల, వృత్తి కూలీ, నివాసం లింగంపల్లి గ్రామం, బచ్చన్నపేట మండలం యాదాద్రి భువనగిరి జిల్లా తమతో చేయు మనవి ఏమనగా, నాకు ఇద్దరు కూతుర్లు సంతానం కలరు, పెద్ద అమ్మాయి రేణుక ని ఆలేరు మండలంలోని మదనపల్లి గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహం జరిపించినాము, చిన్న కూతురు దేవరాజు కళ్యాణి డా. రామచంద్ర వయసు 17 సంవత్సరాలు ఈ నెల నాలుగో తారీఖున మా పెద్ద కూతురు వద్దకు మదనపల్లి గ్రామానికి వచ్చినది, మరల ఈరోజు అనగా తేదీ 13.10.2026న మదనపల్లి నుండి హైదరాబాదులో మేముంటున్న నేరేడుమెట్ కి వెళ్తున్న అని చెప్పి పొద్దున 8:30 సమయంలో బయలుదేరింది ఇప్పటివరకు నేరేడుమెట్ కి రాలేదు ఫోన్ కూడా చేయలేదు మేము మా బంధువులను తన స్నేహితులను అడిగిన ఎటువంటి ఆచూకీ లభించలేదు ఇంట్లో నుండి వెళ్లే సమయమున వంకాయ రంగు ఫ్రాక్, వైట్ కలర్ చున్నీ వేసుకొని వెళ్లింది కావున మా అమ్మాయి ఆచూకీ కనుక్కొని మాకు అప్పగించగలరని మనవి.**

# సింగరేణి కార్మికుల సంక్షేమానికి కీలక నిర్ణయాలు.

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపిన పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు

### కార్మికుల ఆదాయపు పన్ను భారం తగ్గించే నిర్ణయం చారిత్రాత్మకం -- ఎన్నో ఏళ్ల కల నెరవేరే దిశగా అడుగులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం అక్టోబర్ 13 ఆర్ టీ ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధిహైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి ఆధ్వర్యంలో సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న కీలక నిర్ణయాలపై పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతూ, వారి ఆర్థిక భద్రత, ఉద్యోగ భద్రత, వైద్య సదుపాయాలు, గృహ వసతి తదితర అంశాలపై సానుకూల నిర్ణయాలు తీసుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సింగరేణి కార్మికుల సంక్షేమానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలను ప్రకటించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా కార్మికులు ఎదురుచూస్తున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం కార్మిక కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తుందని తెలిపారు. సింగరేణి కార్మికుల ఆదాయపు పన్నుపై కీలక నిర్ణయం...సింగరేణి కార్మికులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఆదాయపు పన్ను సమస్యపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కార్మికులకు పెద్ద ఊరటనిస్తుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. సింగరేణి సంస్థలోని ఉద్యోగులకు చెల్లిస్తున్న విధంగానే కార్మికులందరికీ కూడా సంస్థ నుంచే ప్రభుత్వానికి ఆదాయపు పన్ను చెల్లించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు ఆదేశించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దీర్ఘకాలంగా కార్మికులను ఆర్థికంగా ప్రభావితం చేస్తున్న ఈ అంశంపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవడం స్వాగతించదగినదని పేర్కొన్నారు. కార్మికుల వేతనాలపై పడుతున్న ఆదాయపు పన్ను భారాన్ని తగ్గించే ఈ నిర్ణయం అమలుతో వారికి ఆర్థికంగా ప్రయోజనం కలుగుతుందని, వారి కుటుంబాలకు మరింత భరోసా లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న తమ సమస్యకు పరిష్కారం లభించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడంపై సింగరేణి కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. 15 రోజుల్లో పెండింగ్ కారుణ్య నియామకాలు పూర్తి...సింగరేణిలో పెండింగ్‌లో ఉన్న సుమారు 250 నుంచి 300 మంది ఆధారిత ఉద్యోగుల నియామక ప్రక్రియను 15 రోజుల్లో పూర్తి చేసి, అర్హులకు నియామక ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం కార్మిక కుటుంబాలకు ఊరటనిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఉద్యోగుల పేర్లలో మార్పులు, ఇతర వివరాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సుమారు 136 దరఖాస్తులను మానవీయ కోణంలో పరిశీలించి అర్హులకు న్యాయం చేయాలని నిర్ణయించడం అభినందనీయమన్నారు. కరోనా సమయంలో లేదా ఇతర పరిస్థితుల్లో అనధికారిక గైర్హాజరు కారణంగా ఉద్యోగాలు కోల్పోయిన అర్హులైన కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి, నిబంధనల ప్రకారం తిరిగి ఉద్యోగాల్లో చేరేందుకు ఒకసారి అవకాశం కల్పించే నిర్ణయం కార్మిక కుటుంబాలకు భరోసానిస్తుందని పేర్కొన్నారు. కార్మికుల సొంతింటి కల సాకారం దిశగా చర్యలు..సింగరేణి సంస్థకు సంబంధించిన భూముల విషయంలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు స్వాగతించదగినవని ఎమ్మెల్యే తెలిపారు. సింగరేణికి సంబంధించిన 5,774 ఎకరాల భూములను రెవెన్యూ శాఖకు అప్పగించగా, అందులో సుమారు 4,500 ఎకరాలను గతంలో పేదలకు పంపిణీ చేసినట్లు సమావేశంలో వివరించారని పేర్కొన్నారు. మిగిలిన సుమారు 1,250 ఎకరాల్లో జీవో నంబర్ 76 ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలు అందించే ప్రక్రియను వేగవంతం చేయడం, నెల రోజుల్లో అర్హుల జాబితాను సిద్ధం చేసి తదుపరి చర్యలు చేపట్టడం పేదలకు ప్రయోజనం చేకూరుస్తుందని తెలిపారు. అలాగే సింగరేణి పరిధిలో వినియోగంలో లేని భూములను గుర్తించి, ఉద్యోగులు, కార్మికుల కోసం 'నెహ్రూ హౌసింగ్ కాలనీలు' ఏర్పాటు చేయడం ద్వారా పదవీ విరమణ సమయానికి ప్రతి కార్మికుడికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యాన్ని సాధించవచ్చని పేర్కొన్నారు. శిథిలావస్థకు చేరిన పాత క్వార్టర్ల స్థానంలో కొత్త గృహాలను నిర్మించాలనే ఆలోచన కూడా కార్మికుల నివాస సమస్యల పరిష్కారానికి తోడ్పడుతుందని తెలిపారు. కార్మికులకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు..సింగరేణి ఏరియా ఆసుపత్రుల్లో నిపుణులు, సూపర్ స్పెషలిస్టు వైద్యులను నియమించడం, అత్యవసర వైద్య సేవలను మెరుగుపరచడం, గుండె సంబంధిత చికిత్సలు, క్యాథ్ ల్యాబ్ వంటి ఆధునిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలనే నిర్ణయం కార్మికులకు ఎంతో ఉపయోగకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లోని గ్రామాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం వల్ల కార్మిక కుటుంబాలతోపాటు స్థానిక ప్రజలకు కూడా ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. దసరా బోనస్‌తో కార్మిక కుటుంబాలకు ఆర్థిక భరోసా..సింగరేణి సంస్థ సాధించిన లాభాల్లో 34 శాతం వాటాను శాశ్వత ఉద్యోగులకు దసరా బోనస్‌గా చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించడం కార్మికుల శ్రమకు తగిన గుర్తింపునివ్వడమేనని ఎమ్మెల్యే అన్నారు. అర్హులైన ప్రతి శాశ్వత ఉద్యోగికి సగటున రూ.1,53,912 బోనస్ అందించనున్నట్లు ప్రకటించడం, కాంట్రాక్టు కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5,500 చొప్పున బోనస్ ఇవ్వడం కార్మిక కుటుంబాలకు ఆర్థికంగా తోడ్పడుతుందని తెలిపారు. కార్మికుల భద్రత కోసం ప్రతి ఆరు నెలలకు ఒకసారి సేఫ్టీ కిట్లు అందించడం, ప్రమాద బీమా సదుపాయాలను పటిష్టం చేయడం, కాంట్రాక్టు కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యతనివ్వడం వంటి చర్యలు కార్మికుల భద్రతకు మరింత భరోసా కల్పిస్తాయని పేర్కొన్నారు. సింగరేణి ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు..సింగరేణి కాలనీల్లో తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, సంస్థ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లు, ఆసుపత్రులు, ఇతర ప్రభుత్వ భవనాలకు సోలార్ విద్యుత్ సదుపాయాలు కల్పించడం వంటి నిర్ణయాలు ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడతాయని ఎమ్మెల్యే తెలిపారు. సింగరేణి అధికారులకు పనితీరు ఆధారిత ప్రోత్సాహక వేతనం కల్పించే అంశం కూడా సంస్థలో పని సామర్థ్యాన్ని పెంపొందించేందుకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల ఆదాయపు పన్ను సమస్య నుంచి కారుణ్య నియామకాలు, ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణం, వైద్య సదుపాయాలు, బోనస్, ఉద్యోగ భద్రత వరకు అనేక అంశాలపై ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకోవడం కార్మిక సంక్షేమం పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. కార్మికులు, ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించడంతోపాటు సింగరేణి సంస్థను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్న ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికి, సంబంధిత మంత్రులకు, అధికారులకు, సింగరేణి యాజమాన్యానికి ఆయన మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, వారి కుటుంబాల ఆర్థిక భద్రత, సింగరేణి ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

# కళ్యాణలక్ష్మి దరఖాస్తు తిరస్కరణపై రమ్యశ్రీ కుటుంబం ఆవేదన

### దరఖాస్తు ఎందుకు తిరస్కరించారు? కారణాలు వెల్లడించాలని కోరిన జాదవ్ ఈశ్వర్

జుక్కల్ అక్టోబర్ 13 ( ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ) : బిచ్కుంద మండలంలోని చిన్న దడ్గి గ్రామానికి చెందిన సంజీవ్ కుమార్తె పనాడి రమ్యశ్రీ కళ్యాణలక్ష్మి పథకం దరఖాస్తు తిరస్కరణకు గురికావడంతో కుటుంబ సభ్యులు తమ సమస్యను తెలంగాణ రాజ్యాధికార పార్టీ జుక్కల్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాదవ్ ఈశ్వర్ దృష్టికి తీసుకెళ్లారు. దరఖాస్తు తిరస్కరణకు గల కారణాలను తెలుసుకొని, నిబంధనల ప్రకారం సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.ప్రభుత్వం పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి పథకం అర్హులైన లబ్ధిదారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఇలాంటి పథకాల ద్వారా లబ్ధి పొందాలని ఆశించే కుటుంబాలకు దరఖాస్తు తిరస్కరణకు గురైనప్పుడు, అందుకు గల కారణాలు స్పష్టంగా తెలియడం అవసరం. దరఖాస్తులో ఏవైనా అర్హతా సమస్యలు ఉన్నాయా? లేక అవసరమైన పత్రాల్లో లోపాలున్నాయా? అనే విషయాలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.ఈ నేపథ్యంలో పనాడి రమ్యశ్రీ దరఖాస్తు తిరస్కరణకు సంబంధించిన వివరాలను పరిశీలించి, తిరస్కరణకు గల కారణాలను వెల్లడించాలని జాదవ్ ఈశ్వర్‌ను కుటుంబ సభ్యులు కోరారు. ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు ప్రజల సమస్యలపై స్పందించి, అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా సహకరించాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.దరఖాస్తు తిరస్కరణకు గల కారణాలను అధికారికంగా పరిశీలించి, రమ్యశ్రీ కుటుంబానికి స్పష్టమైన సమాచారం అందించాలని కోరుతున్నారు. నిబంధనల ప్రకారం దరఖాస్తును పునఃపరిశీలించే అవకాశం ఉంటే, ఆ ప్రక్రియను వివరించి కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో ప్రయోజనాలు అందించడం కీలకమని, ఈ సమస్యపై సంబంధిత అధికారులు స్పందించి తగిన పరిష్కారం చూపాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.





Kalyana Lakshmi Pathakam Application Status and Print

| | | | |
|---|---|---|---|
| Bride's UID (Aadhar) No.: | 358[redacted] | Phone Number: | [redacted] |
| Marriage ID: | 2026KL18[redacted] | Caste/Sub-Caste: | BC-D/Munnurukapu |
| Application Status: | Application Rejected By MLA. Reason : MLARejected | Family Income: | 120000.00 |
| Batch ID: | K[redacted]278 | Sanctioned By: | - |
| Bride's Name: | PAN[redacted]YASRI | Amount Sanctioned: | Rs.0 |
| Bride's Father Name: | [redacted] | | |
| DOB/Age: | 20-05-2007/18.0 | | |
| Verified By: | 59 | | |
| Date Of Marriage: | 26-04-2026 | | |

Get Status And Print
Print Application
REJECTED

# సోమశిల సిద్దేశ్వరం ఐకానిక్ వంతెన నిర్మాణం చేయ శంకుస్థాపనకు కేంద్ర మంత్రి నితిన్ ఘడ్కర్ నీ ఆహ్వానించిన రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు




చిన్నంబావి అక్టోబర్13 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్)–:నూతన రహదారులను కోరుతూ కేంద్ర మంత్రి నితిన్ జైరాం గడ్కర్ ని కలిసిన మంత్రి జూపల్లి కృష్ణారావు ఉదయం న్యూఢిల్లీలోని పార్లమెంట్ స్ట్రీట్ లో ఉన్న ట్రాన్స్పోర్ట్ భవనం లో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణా రావు మరియు రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపీ డాక్టర్ మల్లు రవి కేంద్ర రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ జైరాం గట్కర్ ని కలిశారు.ఈ సందర్భంగా నూతన రహదారులను మరియు సోమశిల సిద్దేశ్వరం ఐకానిక్ వంతెన నిర్మాణానికి సంబంధించి శంకుస్థాపన కార్యక్రమానికి ఆహ్వానించారు.నూతనంగా 225 కిలోమీటర్ల హైవే ను కోరుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది.పుల్లూరు ( నేషనల్ హైవే 44) అల్లంపూర్, జటప్రోలు, పెంట్లవెల్లి, కొల్లాపూర్, లింగాల, అచ్చంపేట, డిండి నేషనల్ హైవే 765) దేవరకొండ ను హైవే167) మల్లేపల్లి నల్లగొండ ( నేషనల్ హైవే525) ను కలుపుతూ 225 కిలోమీటర్ల మేర నూతన హైవేను కోరడం జరిగింది.అదేవిధంగా రాయచూర్, నుంచి పెబ్బేర్, కొల్లాపూర్ మీదుగా లింగాల వరకు ఉన్న రహదారిని జాతీయ రహదారిగా మార్చాలని ఈ సందర్భంగా కోరుతూ కేంద్రమంత్రికి వినతి పత్రము ఇచ్చారు.కేంద్రమంత్రి నితిన్ జయరాం ఘట్కర్ రాష్ట్ర మంత్రుల విన్నపాని సవధానంగా విని కార్యచరణకు సుముకుత వ్యక్తి చేశారు

## అనిల్ కుమార్ స్మారకంగా కమాన్ ప్రారంభం..

# సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి




రామగిరి, 13 అక్టోబర్ (ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) : రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన బొంకూరి ఓదమ్మ--పోచం కుమారుడు కీర్తిశేషులు బొంకూరి అనిల్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని, ఆయన స్మారకార్థం అంబేడ్కర్ నగర్‌లో నిర్మించిన కమాన్‌ను మంగళవారం గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె కమాన్‌ను ప్రారంభించి అనిల్ కుమార్ జ్ఞాపకాలను స్మరించుకున్నారు. ఆయన స్మారకంగా నిర్మించిన ఈ కమాన్ అనిల్ కుమార్‌ను ఎప్పటికీ గుర్తుచేసుకునేలా ఉంటుందని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్యాల పద్మ, కొయ్యడ పద్మ, రోడ్డ విజయ్, రేండ్ల కుమారస్వామి, కొట్టే నాగరాజుతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, అంబేడ్కర్ నగర్ కాలనీవాసులు, గ్రామ ప్రజలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి తో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు అక్టోబర్ 13 ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ :ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య.ఢిల్లీ: కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా రెండో రోజు ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్రం నుంచి ఢిల్లీకి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు, ఓట్ల చోరీకి సంబంధించిన ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఢిల్లీలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకతను నిర్ధారించాలని, ప్రతి పౌరుడి ఓటు హక్కుకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం నిలబెట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఓట్ల చోరీ ఆరోపణలపై తగిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ నేపథ్యంలో సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ తమ నిరసనను కొనసాగించారు.ప్రజాస్వామ్య పరిరక్షణ, స్వేచ్ఛాయుతమైన మరియు పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ నిరసన కార్యక్రమాల్లో బీర్ల అయిలయ్య పాల్గొని పార్టీ నాయకులకు మద్దతు తెలిపారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం
## అలంపూర్ కాంగ్రెస్ యువ నాయకుల నిరసన

రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టుపై ఆందోళన

ఓటు హక్కు, రాజ్యాంగ విలువలను కాపాడాలని డిమాండ్

ఎన్నికల ప్రక్రియపై వచ్చిన ఆరోపణలపై నిష్పక్షపాత విచారణకు పిలుపు



గద్వాల (ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్): ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు రక్షణ కోసం అలంపూర్ తాలూకా కాంగ్రెస్ యువ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా వారిని అరెస్టు చేసి నిర్బంధించడాన్ని ఖండిస్తూ అలంపూర్ తాలూకా కాంగ్రెస్ యువ నాయకుడు మధు, మానోపాడు మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు శేఖర్ ఆందోళన వ్యక్తం చేశారు.వారు మాట్లాడుతూ.ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకలను గౌరవించాలని, ప్రజల ఓటు హక్కును, రాజ్యాంగ విలువలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఓట్ల తొలగింపుపై వచ్చిన ఆరోపణలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని, ఆరోపణలు విచారణలో వాస్తవమని తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల ప్రక్రియలో అక్రమాలకు పాల్పడినట్లు రుజువైనవారితో పాటు వారికి సహకరించినవారిపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యానికి పునాది అయిన ఓటు హక్కును కాపాడేందుకు అవసరమైతే గ్రామగ్రామాన నిరసన కార్యక్రమాలు చేపడతామని కాంగ్రెస్ యువ నాయకులు హెచ్చరించారు. ప్రజాస్వామ్యమే తమ బలమని, రాజ్యాంగ పరిరక్షణే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

## నుస్తులాపూర్‌లోని జ్యోతిస్మతి
## విద్య సంస్థలు లోని 15.09 ఎకరాల
## అసైన్డ్ ప్రభుత్వ భూమిని తక్షణమే స్వాధీనం చేసుకోవాలి

100కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని కాపాడాలి. ఏఐఎఫ్ బి డిమాండ్



మానకొండూరు అక్టోబర్ 13 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి:జ్యోతిష్మతి విద్యాసంస్థల చైర్మన్ సాగర్ రావుకు సంబంధించిన భూ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూమిని పరిరక్షించాలి. ఆ భూమిని స్వాదినం చేసుకొని ప్రజా అవసరాల కోసం ఉపయోగించాలని ఏఐ ఎఫ్ బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ డిమాండ్ చేశారు. అందులో ఉన్న అక్రమ నిర్మాణాలను ప్రభుత్వ హాస్టల్లు ఇతర అవసరలకు ఉపయోగించాలని కోరారు. వేల కోట్లు వందల ఎకరాల భూములు ఉన్న సాగర్ రావు కు దళితుల భూమి అయినా అసైన్డ్ భూమిని అక్రమంగా పోదడం సిగ్గు చెటని విమర్శించారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 574లో ఉన్న 15.09 ఎకరాల అసైన్డ్ ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల నేపథ్యంలోకరీంనగర్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డాక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి గారితో ఏ ఐ ఎఫ్ బి నాయకులు సుదీర్ఘంగా చర్చించారఈ చర్చల్లో ఏ ఐ ఎఫ్ బి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్, 27వ డివిజన్ కార్పొరేటర్ శ్యామలతంగేళ్ల కిరణ్ కుమార్పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బద్రి నేత పాల్గొని, భూమికి సంబంధించిన వివిధ ఆధారాలురెవెన్యూ రికార్డులుసంబంధిత ఫైళ్లను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.తిమ్మాపూర్ తహసీల్దార్ తన ప్రొసీడింగ్స్ నంబర్ బీ /293/1/2007, తేదీ 21-07-2007 ద్వారా సదరు భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించిన విషయాన్ని నాయకులు ప్రస్తావించారు. తహసీల్దార్ కార్యాలయం నుంచి హైకోర్టు వరకు ఉన్న సంబంధిత రికార్డులను పరిశీలించిప్రభుత్వ భూమి విషయంలో చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.'

# ఓటు హక్కును హరిస్తే సహించేది లేదు
# కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి 14 రంగాల కార్మికుల హెచ్చరిక!



సిద్దిపేట జిల్లా అక్టోబర్ 13 ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్:సిద్దిపేట పట్టణంలో 14 రంగాల భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ ప్రెస్‌మీట్‌లో పాల్గొని,ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు రక్షణపై కార్మిక నాయకులు తమ డిమాండ్లను స్పష్టంగా వెల్లడించారు. ఈ కార్యక్రమానికి దరిపల్లి చంద్రం అధ్యక్షత వహించగా, రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎంజాల మల్లేశం, పాలడుగుల శివకుమార్, సిరికొండ భిక్షపతి, ఏరుకొండ ప్రసాద్, గిన్నారపు మహేందర్ పాల్గొన్నారు.దేశ ప్రజాస్వామ్యానికి పునాది ప్రజల ఓటు హక్కు. ఆ హక్కును కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంతో పాటు ఎన్నికల సంఘంపై ఉంది. ఓట్ల చోరీ జరిగిందనే ఆరోపణలు, ఓటర్ల జాబితాలో అర్హులైన వారి పేర్ల తొలగింపుపై వస్తున్న ఆందోళనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని 14 రంగాల భవన నిర్మాణ కార్మిక సంఘాలు



డిమాండ్ చేశాయి.భవన నిర్మాణ కార్మికులు దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఉపాధి కోసం ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వలస వెళ్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. అలాంటి కార్మికులు వలస వెళ్లారనే కారణంతో వారి ఓటు హక్కు దెబ్బతినకూడదు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్ ) ప్రక్రియలో నిజమైన, అర్హులైన ఓటర్ల పేర్లను సరైన విచారణ లేకుండా తొలగించకూడదు. మరణించినవారి పేర్లు, చట్టప్రకారం తొలగించాల్సిన నమోదులను తగిన విధంగా పరిశీలించాలి. అదే సమయంలో జీవించి ఉన్న అర్హులైన ఓటర్ల హక్కులను కాపాడాలి.

### కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి మా ప్రశ్న
### ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడి ఓటుకు సమానమైన విలువ

ఉన్నప్పుడు, పేదలు, వలస కార్మికులు, రోజువారీ కూలీలు తమ ఓటు హక్కును కోల్పోయే పరిస్థితులు ఎందుకు ఏర్పడాలి? ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఏ ఒక్క అర్హుడికీ అన్యాయం జరగకుండా కేంద్ర ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఓట్ల చోరీకి సంబంధించిన ఆరోపణలు, ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపుపై సమగ్రంగా స్పందించాలి. ఎన్నికల సంఘం ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా కాకుండా స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా పనిచేస్తోందని తన చర్యల ద్వారా నిరూపించుకోవాలి. వచ్చిన ఆరోపణలను ఆధారాలతో పరిశీలించి, విచారణ ఫలితాలను ప్రజల ముందు ఉంచాలి.కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి, ఎన్నికల సంఘానికి 14 రంగాల భవన నిర్మాణ కార్మిక సంఘం స్పష్టమైన హెచ్చరిక చేస్తోంది: అర్హులైన పౌరుల ఓటు హక్కును కాపాడాలి. ఓటర్ల జాబితాలో అవకతవకలు ఉన్నాయనే ఆరోపణలపై పారదర్శక విచారణ జరపాలి. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించే చర్యలు తీసుకోవాలి. ఎన్నికల సంఘం తన రాజ్యాంగబద్ధమైన బాధ్యతలను నిష్పక్షపాతంగా నిర్వర్తించడంలో విఫలమైందని తేలితే, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని సంఘం డిమాండ్ చేస్తోంది.ఓటు హక్కు ఎవరు ఇచ్చిన భిక్ష కాదు. అది రాజ్యాంగం కల్పించిన హక్కు. ఆ హక్కును కాపాడటం ప్రతి ప్రజాస్వామ్య సంస్థ బాధ్యత. ప్రజల ఓటు హక్కుకు భంగం కలిగించే చర్యలు ఏ రూపంలో ఉన్నా వాటిని ప్రశ్నిస్తాం. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం 14 రంగాల భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రజల పక్షాన నిలబడి పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాలు, అన్ని రంగాల కార్మికులు పాల్గొనడం జరిగింది.

# అన్ని సామాజిక వర్గాల ఆర్థిక స్థితిగతులపై
# సమగ్ర అధ్యయనానికి చట్టబద్ధ కమిషన్ ఏర్పాటు చేయాలి

ఓసీ జేఏసీ జాతీయ, రాష్ట్ర అధ్యక్షులు పోలాడి

రామారావు రాష్ట్ర కో ఆర్డినేటర్ గోపు జైపాల్ రెడ్డిఆర్య

వైశ్య మహా సభ రాష్ట్ర అధ్యక్షులు అమర వాది

లక్ష్మినారాయణప్రధాన కార్యదర్శి దుబ్బా శ్రీనివాస్




మానకొండూర్ అక్టోబర్ 13 ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి: కుల మతాలకతీతంగా ఆర్థిక ప్రాతిపదిక అన్ని వర్గాల పేదలకు విద్యా, ఉద్యోగఉపాధి రంగాల్లో సమన్యాయం కల్పించడమే ధ్యేయంగా ఉద్యమం చేపడుతున్నామనిఓసీ ఐకాస, ఆర్థిక ఆధారిత రిజర్వేషన్ల సాధన ఉద్యమ కమిటీ నాయకులు తెలిపారు.కులమత ప్రాతిపదికన అమలవుతున్న ప్రస్తుత రిజర్వేషన్ విధానానికి ప్రత్యామ్నాయంగా అన్ని సామాజిక వర్గాల్లోని ఆర్థికంగా వెనుకబడిన పేదలకు ఆర్థిక స్థితిగతుల ఆధారంగా రిజర్వేషన్లు కల్పించి సమన్యాయం జరపాలని ఇందు కు కేంద్రం ప్రత్యేక చట్టం తేవాలని ఓసీ జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు,ఆర్థిక ఆధారిత రిజర్వేషన్ల సాధన రాష్ట్ర కో ఆర్డినేటర్ గోపు జైపాల్ రెడ్డిఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమర వాది లక్ష్మి నారాయణ, ప్రధాన కార్యదర్శి దుబ్బా శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఓసీ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబ్బా శ్రీనివాస్ అధ్యక్షతన మంగళవారం వరంగల్ పట్టణ పోచం మైదానం కమ్యూనిటీ హాల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా ఓసీ ఐకాస ప్రతినిధులుకుల సంఘాల నాయకులతో ఆర్థిక ఆధారిత రిజర్వేషన్ల సాధన ఉద్యమ ఉధృతి పై నిర్వహించిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. ఏ సామాజిక వర్గానికీ, మతానికీ తాము వ్యతిరేకం కాదని, కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల్లోని పేదలకు సమాన అవకాశాలు లభించాలన్నదే తమ ఉద్దేశమని వారు స్పష్టం చేశారు.ఆర్థిక ఆధారిత రిజర్వేషన్ల సాధన కోసం సామాజిక ఉద్యమకారుడు ప్రవీణ్ ఆరోరా ఆధ్వర్యంలో ఢిల్లీలోని రాజ్‌ఘాట్ నుంచి చేపట్టిన దేశవ్యాప్త రథ యాత్ర కు ఓసీ జేఏసీ, బహుజన కుల సంఘాలు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ లో ఈనెల 24 న ఆదిలాబాద్ లో ప్రవేశించి 26 న జనగామ మీదుగా హన్మకొండ లో ఆధాలత్ అమరవీరుల స్తూపం కు చేరుకొని నివాళులు అర్పించిన అనంతరం పరకాల కు సాయంత్రం 4 గంటలకు చేరుకుంటుందని ఈ సందర్భంగా పరకాల లో ఓసీ జేఏసీబహుజన కుల సంఘాల ఆధ్వర్యంలో 26 న సాయంత్రం 5గంటలకు పార్టీల కతీతంగా వేలాది మంది తో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ప్రస్తుత రిజర్వేషన్ విధానంలో క్రిమిలేయర్ నిబంధనల అమలు లేకపోవడం తో రిజర్వేషన్ల ప్రయోజనాలు ఇప్పటికే పొందిన కుటుంబాలకే ప్రయోజనాలు పునరావృతమవుతున్నాయనే వాదనల నేపథ్యంలో, అర్హులైన ఇతర పేదలకు న్యాయం జరగాలన్నారు.ఈ నేపథ్యంలో ఓసీ వర్గాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించిన తరహాలోనే, అన్ని సామాజిక వర్గాల్లోని ఆర్థికంగా వెనుకబడిన వారికి సమాన అవకాశాలు కల్పించే విధంగా ఆర్థిక స్థితిగతుల ఆధారిత రిజర్వేషన్ విధానాన్ని రూపొందించాలని వారు కోరారు.ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధ కమిషన్ ఏర్పాటు చేసి అన్ని సామాజిక వర్గాల ఆర్థిక స్థితిగతులపై సమగ్ర అధ్యయనం చేయాలని సూచించారు. అవసరమైతే రాజ్యాంగ సవరణపై పార్లమెంట్‌లో చర్చించి శాశ్వత పరిష్కారం చూపాలని పోలాడి రామారావు, అమరవాది లక్ష్మి నారాయణ,గోపు జైపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆర్థిక ఆధారిత రిజర్వేషన్ల ఉద్యమ రథ యాత్రగోడ ప్రతులను నాయకులుఆవిష్కరించారు ఈ సమావేశంలో ఓసీ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబ్బా శ్రీనివాస్రాష్ట్ర బ్రాహ్మణ సంఘాల జేఏసీ కన్వీనర్ పెండ్యమ్ రాఘవరావు ఉమ్మడి జిల్లా కుమ్మరి సంఘం అధ్యక్షులు ఆవునూరి రామన్న నాయకులు సుద్దాల రమేశ్ వంగేటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ బాధితులకు సత్వర
# న్యాయం జరిగేలా చర్యలు....జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జిల్లాలో ఈ ఏడాది

79 అట్రాసిటీ కేసులు నమోదు

బాధితులకు

రూ.6.90 కోట్ల పరిహారం చెల్లింపు.

గ్రామస్థాయిలో పౌర హక్కుల దినోత్సవం

నిర్వహణకు చర్యలు తీసుకోవాలి

జిల్లా స్థాయి విజిలెన్స్ & మానిటరింగ్

కమిటీ సమావేశం నిర్వహణ..




జగిత్యాల జిల్లా, అక్టోబర్ 13, అర్ టి ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్:ఎస్సీ, ఎస్టీల పై అఘాయిత్యాల నిరోధక చట్టం అమలులో భాగంగా బాధితులకు సత్వర న్యాయం అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు.ఎస్సీ, ఎస్టీలపై అఘాయిత్యాల నిరోధక చట్టం (సవరణ)-2015, పౌర హక్కుల పరిరక్షణ చట్టం-1955 అమలుపై జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం మంగళవారం జగిత్యాల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లోని కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాలో ఈ ఏడాది ఇప్పటి వరకు 79 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయ్యాయని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 20 కేసులు నిరూపితమయ్యాయని, మిగిలిన కేసులు న్యాయస్థానాల పరిధిలో ఉన్నాయని వివరించారు.అట్రాసిటీ కేసుల్లో బాధితులకు పరిహారం అందించే విషయంలో కలెక్టరేట్ స్థాయిలో ఎలాంటి ప్రతిపాదనలు పెండింగ్‌లో లేవని తెలిపారు. జిల్లాలో మొత్తం రూ.7.60 కోట్ల పరిహారానికి గాను ఇప్పటివరకు రూ.6.90 కోట్లు చెల్లించామని, మిగిలిన రూ.79 లక్షలు ప్రభుత్వ స్థాయిలో పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి నెల గ్రామస్థాయిలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించేలా చర్యలు




తీసుకోవాలని అధికారులకు సూచించారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలను సకాలంలో పొందేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆలస్యంగా ధ్రువీకరణ పత్రాలు పొందడం వల్ల ఎదురయ్యే సమస్యలను వివరించాలని తెలిపారు.పెండింగ్‌లో ఉన్న కుల ధ్రువీకరణ పత్రాల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హులకు సకాలంలో పత్రాలు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి జాప్యం జరగకుండా చట్ట నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు..కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన బాధితులు ఫిర్యాదుల కోసం పోలీస్ స్టేషన్లకు వచ్చినప్పుడు అధికారులు సానుకూలంగా స్పందించి, వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.దసరా పండుగ సందర్భంగా జిల్లాలోని ప్రతి గ్రామ అభివృద్ధి కమిటీకి కుల వివక్షకు తావులేకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని సూచించారు. పండుగ వేడుకల్లో అన్ని వర్గాల ప్రజలు సమానంగా పాల్గొనేలా చూడాలని, గ్రామాల్లో సామాజిక సామరస్యం, సమానత్వ భావనలను పెంపొందించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పురోగతి, బాధితులకు పరిహారం చెల్లింపు, కుల ధ్రువీకరణ పత్రాల జారీ, పౌర హక్కుల పరిరక్షణ తదితర అంశాలపై సమీక్షించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ చట్టాల అమలును పకడ్బందీగా పర్యవేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఆర్డీవోలు, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించాలి...

పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ. వాణీ ప్రసాద్

బతుకమ్మ వేడుకల ఫొటోలు, వీడియోలతో విస్తృత ప్రచారం కల్పించాలి

సూపర్ ఎల్‌నినో ప్రభావాలపై బతుకమ్మ పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలి.

పర్యాటక అభివృద్ధి పనులను స్థానిక ఇంజినీరింగ్ శాఖలతో త్వరితగతిన పూర్తి చేయాలి

రెండు వారాల్లోగా పర్యాటక ప్రాజెక్టుల డీపీఆర్ తయారీ బాధ్యతలు అప్పగించాలి...



జగిత్యాల జిల్లా,అక్టోబర్ 13, అర్ టి ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్:తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని పర్యాటక సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ. వాణీ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో బతుకమ్మ వేడుకల నిర్వహణతో పాటు పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టుల అమలు, నిధుల సమీకరణ, ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

### ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ. వాణీ ప్రసాద్ మాట్లాడుతూ,

బతుకమ్మ వేడుకలు గ్రామాలు, పట్టణాల్లో ప్రజల భాగస్వామ్యంతో పండుగ వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సూచించారు. మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. వేడుకలు జరిగే ప్రదేశాల్లో పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ దీపాలు, రవాణా, పార్కింగ్, భద్రత వంటి ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.బతుకమ్మ వేడుకలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను విస్తృతంగా సేకరించి, ప్రచారం చేయాలని కలెక్టర్లకు సూచించారు. బతుకమ్మ పండుగ విశిష్టత, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు ప్రజలకు చేరువయ్యే విధంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. బతుకమ్మ పాటల ద్వారా సూపర్ ఎల్‌నినోపై అవగాహన కల్పించాలిప్రస్తుత సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వర్షపాతం, నీటి లభ్యత, వ్యవసాయం, పర్యావరణంపై ప్రభావాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎ. వాణీ ప్రసాద్ సూచించారు. బతుకమ్మ పాటల పోటీలను నిర్వహించి, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, నీటిని పొదుపుగా వినియోగించడం వంటి అంశాలు పాటల్లో ప్రతిబింబించేలా కలెక్టర్లు చొరవ తీసుకోవాలన్నారు.ప్రస్తుత పరిస్థితులకు అనుగుణమైన సందేశాలతో పాటలు రూపొందించేలా ప్రజలను, మహిళా సంఘాలను, యువతను ప్రోత్సహించాలని తెలిపారు. బతుకమ్మ వేడుకలను సాంస్కృతిక కార్యక్రమాలకే పరిమితం చేయకుండా, ప్రజలకు అవసరమైన అవగాహన కల్పించే వేదికగా కూడా వినియోగించుకోవాలని సూచించారు.పర్యాటక అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలిరాష్ట్రవ్యాప్తంగా మొత్తం 56 పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులను జిల్లాలకు బదిలీ చేసినట్లు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఇందులో నాగర్‌కర్నూల్ జిల్లాకు 20, ఖమ్మం జిల్లాకు 12, జగిత్యాల జిల్లాకు 2 ప్రాజెక్టులను అప్పగించినట్లు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులను సంబంధిత స్థానిక ఇంజినీరింగ్ శాఖల సమన్వయంతో చేపట్టి, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలకు బదిలీ చేసిన పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టుల వివరాలను పరిశీలించి, వాటి పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. స్థానిక ఇంజినీరింగ్ శాఖలకు పనుల బాధ్యతలు అప్పగించి, పనుల అమలు, నాణ్యత, పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పనులు పూర్తయిన వెంటనే సంబంధిత బిల్లులను పర్యాటక కార్పొరేషన్‌కు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

### రెండు వారాల్లోగా డీపీఆర్ తయారీ బాధ్యతలు అప్పగించాలి

పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులకు అవసరమైన సమగ్ర ప్రాజెక్టు నివేదికలు (డీపీఆర్) సిద్ధం చేసేందుకు తగిన కార్యాచరణ రూపొందించాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సూచించారు. అవసరమైన చోట కన్సల్టెన్సీ సహకారం కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రతి జిల్లాలో సంబంధిత ప్రాజెక్టుల డీపీఆర్ తయారీ బాధ్యతలను రెండు వారాల్లోగా ఇంజినీరింగ్ శాఖలకు లేదా తగిన సంస్థలకు అప్పగించాలని ఆదేశించారు. ప్రాజెక్టు పరిధి, భూమి లభ్యత, నిర్మాణ పనులు, అవసరమైన మౌలిక సదుపాయాలు, అంచనా వ్యయం, నిధుల సమీకరణ, అమలు గడువు వంటి అంశాలను డీపీఆర్‌లో స్పష్టంగా పొందుపరచాలని సూచించారు.

### హరిత హోటళ్ల పూర్తికి పీపీపీ విధానంలో చర్యలు

కొన్ని జిల్లాల్లో హరిత హోటళ్ల నిర్మాణ పనులు పాక్షికంగా పూర్తయిన నేపథ్యంలో, మిగిలిన పనులను పూర్తి చేసి వాటిని నిర్వహణలోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) విధానంలో అవకాశాలను పరిశీలిస్తున్నట్లు ఎ. వాణీ ప్రసాద్ తెలిపారు.ప్రైవేట్ పెట్టుబడిదారుల సహకారంతో నిర్మాణ పనులను పూర్తి చేసి, నిర్దిష్ట కాలం పాటు నిర్వహణ బాధ్యతలను వారికి అప్పగించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. జిల్లాలలో ఇటువంటి ప్రాజెక్టులకు ఆసక్తి చూపే ప్రైవేట్ పెట్టుబడిదారులు ఉంటే, జిల్లా స్థాయిలో వారిని గుర్తించి ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధుల సహకారం కూడా తీసుకోవాలని సూచించారు.

### నిధుల వనరులను పరిశీలించి పర్యాటక ప్రణాళిక రూపొందించాలి

ప్రతి జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను గుర్తించి, సమగ్ర ప్రణాళికతో పాటు ఆకర్షణీయమైన ప్రజెంటేషన్ సిద్ధం చేయాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సూచించారు. జిల్లాలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాలు, చారిత్రక ప్రదేశాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలు, ప్రకృతి అందాలు, వారసత్వ ప్రదేశాలను గుర్తించి, వాటి అభివృద్ధికి అవసరమైన భూమి, మౌలిక సదుపాయాలు, అంచనా వ్యయం, అమలు విధానం, పర్యాటకుల సౌకర్యాలను ప్రణాళికలో పొందుపరచాలన్నారు.పర్యాటక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్ర ప్రభుత్వ పథకాలు, స్వచ్ఛంద సంస్థల సహకారం, ప్రైవేట్ పెట్టుబడులు వంటి అన్ని అవకాశాలను పరిశీలించాలని తెలిపారు. ముఖ్యంగా స్వదేశ్ దర్శన్ పర్యాటక అభివృద్ధి కార్యక్రమం కింద జిల్లాకు అనువైన ప్రాజెక్టులను గుర్తించి, నిధులు సమకూర్చుకునేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.పర్యాటక ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, మరుగుదొడ్లు, పార్కింగ్, వసతి, సమాచార బోర్డులు, భద్రత వంటి సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. స్థానిక కళలు, హస్తకళలు, స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులు, స్థానిక ఆహార సంస్కృతిని పర్యాటకంతో అనుసంధానం చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు పెంపొందించాలన్నారు.ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో భద్రతా సిబ్బందిని నియమించాలిరాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకుల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎ. వాణీ ప్రసాద్ సూచించారు. ఈ మేరకు జిల్లాలకు పంపిన పర్యాటక ప్రాంతాల జాబితాను పరిశీలించి, అవసరమైన ప్రాంతాల్లో ఔట్‌సోర్సింగ్ విధానంలో భద్రతా సిబ్బందిని నియమించే చర్యలు జిల్లా స్థాయిలో చేపట్టాలని ఆదేశించారు.పర్యాటక ప్రాంతాలకు వచ్చే సందర్శకులకు సురక్షిత వాతావరణం కల్పించడంతో పాటు, సంబంధిత శాఖల సమన్వయంతో పర్యాటక సౌకర్యాలను మెరుగుపరచాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులతో మాట్లాడుతూ,జిల్లాలో బతుకమ్మ పండుగకు అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ డివిజన్ అధికారులు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై కారు టైరు పేలి ప్రమాదం.. నలుగురికి గాయాలు

మానవపాడు మండలం నారాయణపురం స్టేజీ సమీపంలో ఘటన

అలంపూర్ ఆలయ దర్శనానికి వెళ్తుండగా అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న కారు

ఐదేళ్ల చిన్నారికి తీవ్ర గాయాలు.. క్షతగాత్రులను కర్నూలు ఆసుపత్రికి తరలింపు



గద్వాల (ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్): జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలం నారాయణపురం స్టేజీ సమీపంలో జాతీయ రహదారిపై కారు టైరు పేలడంతో ప్రమాదం చోటుచేసుకుంది. మక్తల్ నుంచి అలంపూర్ ఆలయ దర్శనానికి కుటుంబంతో కలిసి కారులో వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. కారు టైరు అకస్మాత్తుగా పేలడంతో అదుపుతప్పి రహదారి మధ్యలోని డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న అనిల్ కుమార్ (38), శిరీష (31), వారి పిల్లలు వేదన్ (5), వినయ వాసిని (2) గాయపడ్డారు. ఐదేళ్ల చిన్నారి వేదన్‌కు తీవ్ర గాయాలైనట్లు సమాచారం. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది క్షతగాత్రులకు సహాయం అందించి చికిత్స నిమిత్తం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## దేవరాజు కళ్యాణి కనిపించడం లేదు సమాచారం అందించగలరు



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు అక్టోబర్ 13 ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ నేను అనగా దేవరాజు లక్ష్మీ భర్త రామచంద్రర్, వయసు 38 సంవత్సరాల, కులం ఎస్టి ఎరుకల, వృత్తి కూలీ, నివాసం లింగంపల్లి గ్రామం, బచ్చన్నపేట మండలం యాదాద్రి భువనగిరి జిల్లా తమతో చేయు మనవి ఏమనగా, నాకు ఇద్దరు కూతుర్లు సంతానం కలరు, పెద్ద అమ్మాయి రేణుక ని ఆలేరు మండలంలోని మదనపల్లి గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహం జరిపించినాము, చిన్న కూతురు దేవరాజు కళ్యాణి డా. రామచంద్ర వయసు 17 సంవత్సరాలు ఈ నెల నాలుగో తారీఖున మా పెద్ద కూతురు వద్దకు మదనపల్లి గ్రామానికి వచ్చినది, మరల ఈరోజు అనగా తేదీ 13.10.2026న మదనపల్లి నుండి హైదరాబాదులో మేముంటున్న నేరేడుమెట్ కి వెళ్తున్న అని చెప్పి పొద్దున 8:30 సమయంలో బయలుదేరింది ఇప్పటివరకు నేరేడుమెట్ కి రాలేదు ఫోన్ కూడా చేయలేదు మేము మా బంధువులను తన స్నేహితులను అడిగిన ఎటువంటి ఆచూకీ లభించలేదు ఇంట్లో నుండి వెళ్లే సమయమున వంకాయ రంగు ఫ్రాక్, వైట్ కలర్ చున్నీ వేసుకొని వెళ్లింది కావున మా అమ్మాయి ఆచూకీ కనుక్కొని మాకు అప్పగించగలరని మనవి.

## మున్నూరు కాపు కార్పొరేషన్‌కు రూ.1,000 కోట్లు కేటాయించాలి



ఆలేరు అక్టోబర్ 13 ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ మున్నూరు కాపు కులానికి సేవకుడిగా పనిచేస్తా మున్నూరు కాపు సంఘం పటేల్స్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కొండ దేవన్న రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ కి రూ 1,000 కోట్లు కేటాయించాలని, మున్నూరు కాపు కులానికి,సమాజం అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని, మున్నూరు కాపు సంఘం పటేల్స్ , రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ అన్నారు. ఆలేర్ పట్టణంలో మంగళవారం మున్నూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సంఘం కుటుంబ సభ్యత్వ వెబ్‌సైట్ ని స్థానిక సంఘ సభ్యులతో కలిసి కొండ దేవయ్య పటేల్ ఆవిష్కరించారు. మున్నూరు కాపు సంఘ భవన్ లొ పట్టణ అధ్యక్షులు యేలుగల అంజయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండ దేవన్న మాట్లాడుతూ మున్నూరు కాపుల జనాభా, సభ్యుల వివరాలను కచ్చితంగా నమోదు చేసేందుకు రూపొందించిన కుటుంబ సభ్యత్వ వెబ్‌సైట్‌ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపులంతా వెబ్‌సైట్ ద్వారా సభ్యత్వం నమోదు చేసుకోవాలని కోరారు. సభ్యత్వ నమోదుతో సంఘం జనాభా, కుటుంబాల వివరాలను సమగ్రంగా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. రాజకీయ ప్రాతినిధ్యంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లోనూ మున్నూరు కాపులు వెనుకబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత తమకు న్యాయం జరుగుతుందని ఆశించినప్పటికీ , ఆశించిన స్థాయిలో ప్రయోజనం కలగలేదన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే విధానాన్ని కొనసాగిస్తోందని విమర్శించారు. మున్నూరు కాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రకటించినా తగిన నిధులు కేటాయించలేదని ఆరోపించారు. వెంటనే రూ.1,000 కోట్ల నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మున్నూరు కాపు కులానికి సేవకుడిగా పనిచేస్తాసమాజం అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తామున్నూరు కాపు సమాజానికి సేవకుడిగా పనిచేస్తూ, వారి హక్కులు, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు. సమాజంలోని ప్రతి కుటుంబాన్ని సంఘటితం చేసి, ఐక్యతతో ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.మున్నూరు కాపులు ఐక్యంగా హక్కులు సాధించుకోవాలిప్రజాస్వామ్యబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలిమున్నూరు కాపులంతా ఐక్యంగా ముందుకు సాగి తమ హక్కులను సాధించుకోవాలని, ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకుని తమ భవిష్యత్‌ను నిర్ణయించుకోవాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో.. గౌరవ అధ్యక్షులు గైనని రాజన్న పటేల్ రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ టి రాజ్ కుమార్, పట్టణ అధ్యక్షులు ఎలుగల ఆంజనేయులు, ఎలుగల వెంకటేష్, మాజీ అధ్యక్షులు ఎలుగల స్వామి, పోరెడ్డి శ్రీనివాసు, సీనియర్ నాయకులు చిరిగే శ్రీనివాసు, యేలుగల కుమారస్వామి, పత్తి రాములు,పోరెడ్డి ప్రసాద్, అల్లం భూజలింగం తదితరులు పాల్గొన్నారు.

## దళితుల అసైన్డ్ భూముల్లో అక్రమ మట్టి తవ్వకాలు ఆపాలి

అయిజ శివారు సర్వే నంబర్ 472లో తవ్వకాలు జరుగుతున్నాయని భీమ్ ఆర్మీ ఆరోపణ

జేసీబీలు, టిప్పర్లను స్వాధీనం చేసుకుని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

దళితుల భూములకు రక్షణ కల్పించి తవ్వకాలను నిలిపివేయాలి:భీమ్ ఆర్మీ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జి మాచర్ల ప్రకాష్



గద్వాల (ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్): అయిజ మండల పరిధిలోని అయిజ శివారు సర్వే నంబర్ 472లో దళితులకు కేటాయించిన అసైన్డ్ భూములతో పాటు పక్కనే ఉన్న గట్టులో అక్రమంగా మట్టి, మొరం తవ్వకాలు జరుపుతూ తరలిస్తున్నారని భీమ్ ఆర్మీ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జి మాచర్ల ప్రకాష్ ఆరోపించారు. ఈ సర్వే నంబర్‌లో దళితులకు ప్రభుత్వం సుమారు 100 ఎకరాలకు పైగా భూములను అసైన్డ్ చేసిందని, అందులో తిమ్మక్కకు చెందిన 3 ఎకరాల 20 గుంటల భూమి కూడా ఉందని తెలిపారు. పర్దిపురం గ్రామానికి చెందిన కురువ వెంకటేష్ జేసీబీలు, టిప్పర్లతో రాత్రి వేళల్లో పెద్దఎత్తున మట్టి, మొరం తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై బాధితులు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. అక్రమ తవ్వకాలకు అధికారుల సహకారం ఉందన్న ఆరోపణలపైనా విచారణ జరిపించాలని కోరారు. తవ్వకాలకు అనుమతులు ఉన్నాయో లేదో అధికారులు పరిశీలించి, అక్రమాలు నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తవ్వకాల్లో ఉపయోగిస్తున్న జేసీబీలు, టిప్పర్లను నిబంధనల ప్రకారం స్వాధీనం చేసుకోవాలని, దళితులకు కేటాయించిన భూముల్లో తవ్వకాలను వెంటనే నిలిపివేసి భూములకు రక్షణ కల్పించాలని మాచర్ల ప్రకాష్ కోరారు. ఈ కార్యక్రమంలో అయిజకు చెందిన భీమన్న, సురేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పేరుకే మార్కెట్ యార్డ్.... పేదల భూములపై బడాబాబుల పెత్తనమా?

ప్రభుత్వానికి చుట్టుపక్కల ఉన్న బడాబాబుల భూములు కనిపించడం లేదా?

మొయినాబాద్ మున్సిపాలిటీలో 110వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష



చేవెళ్ల నియోజకవర్గం, అక్టోబర్ 13 (ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్)మొయినాబాద్ : పేదలకు కేటాయించిన ఇంటి స్థలాలను అప్పగించడంలో ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని హిమాయత్‌నగర్ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిసరాల్లో ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ, వాటి విషయంలో అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. పేదల భూముల విషయంలో మాత్రం నిబంధనలు గుర్తుకు వస్తున్నాయని బడాబాబుల భూముల జోలికి మాత్రం వెళ్లడం లేదని విమర్శించారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్‌నగర్ సర్వే నంబర్ 151లో పేదలకు కేటాయించిన ఇంటి స్థలాలను వెంటనే అప్పగించాలని డిమాండ్ చేస్తూ నాలుగు యువజన సంఘాల ఆధ్వర్యంలో గత 110 రోజులుగా ప్రజలు శాంతియుతంగా రిలే నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. 2007లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 290 మంది పేదలకు ఒక్కొక్కరికి 60 గజాల చొప్పున ఇంటి స్థలాల పట్టాలు మంజూరు చేసిందని నాయకులు తెలిపారు. పట్టాలు పొందిన అనంతరం లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం కోసం పునాదులు తవ్వి పనులు ప్రారంభించగా వెనుకవైపు భూమికి సంబంధించిన వ్యక్తి రహదారి విషయమై కోర్టును ఆశ్రయించడంతో వివాదం ఏర్పడిందని పేర్కొన్నారు. దీంతో పట్టాలు మంజూరై ఏళ్లు గడుస్తున్నా, ఇప్పటివరకు లబ్ధిదారులకు స్థలాల పొజిషన్ అప్పగించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మా హక్కు సాధించే వరకు పోరాటం ఆగదు తమకు కేటాయించిన ఇంటి స్థలాలను అప్పగించే వరకు పోరాటాన్ని విరమించబోమని దీక్షలో పాల్గొంటున్న ప్రజలు స్పష్టం చేశారు. పేదలకు న్యాయం చేయాల్సిన ప్రభుత్వం, అధికారులు సమస్యను పరిష్కరించడంలో జాప్యం చేయడం సరికాదన్నారు. దీక్ష చేస్తున్న హిమాయత్‌నగర్ ప్రజలకు ఏదైనా హాని జరిగితే ప్రభుత్వమే, సంబంధిత అధికారులే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, పేదలకు కేటాయించిన ఇంటి స్థలాలను అప్పగించి న్యాయం చేయాలని వారు కోరారు. మార్కెట్ యార్డ్ పేరుతో పేదల భూములపై అన్యాయం జరగకుండా చూడాలని, మొయినాబాద్ పరిసరాల్లోని ప్రభుత్వ భూములపై కూడా అధికారులు సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కట్టమీది శ్రీను, శాంతి యువజన సంఘం అధ్యక్షుడు కుమ్మరి విటల్, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ యూత్ అధ్యక్షుడు కరీమ్, సేవాలాల్ యూత్ అధ్యక్షుడు గోపాల్ నాయక్, శాబాద్ ప్రవీణ్, రెడ్డిపల్లి సుమన్, శాబాద్ నాగరాజు దార్గుపల్లి రాజేందర్, బైండ్ల యాదయ్య, హిమాయత్ నగర్ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ కళావేదికపై కళాకారుల ప్రతిభకు ప్రశంసలు నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న కళాకారులు

ప్రశంసా పత్రాలు అందజేసిన దేవస్థానం కార్యనిర్వహణాధికారి దీప్తి రెడ్డి

భారతీయ సంప్రదాయ కళలు, సంస్కృతి పరిరక్షణకు సాంస్కృతిక కార్యక్రమాలు





అలంపూర్ (ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్): అలంపూర్‌లోని శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన శ్రీ జోగులాంబ కళావేదికపై సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న కళాకారులకు దేవస్థానం కార్యనిర్వహణాధికారి దీప్తి రెడ్డి ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. దసరా ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు కళాకారుల్లోని ప్రతిభను వెలికితీయడంతో పాటు భారతీయ సంప్రదాయ కళలు, సంస్కృతిని పరిరక్షించేందుకు దోహదపడుతున్నాయి. కళాకారులను ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్ తరాలకు సాంస్కృతిక వారసత్వాన్ని అందించేందుకు ఇటువంటి వేదికలు ఉపయోగపడుతున్నాయి.

EDITOR, Printed, Published and Owned by KOTLAPALLI FOUZIYAPrinted at Mis FOUZIYAPUBLICATIONS,H.NO:5-1-2/14-1,SREEKANTAPURAM,HINDUPUR,SRI SATYA SAI,ANANTHAUR,ANDHPRADESH- 515201.Cell7668886666Printing Press: FOUZIYAPUB-LICATIONS,H.NO:5-1-2/14-1,LAKSHMIPURAM,HINDUPUR,SRI SATYASAI,ANAN THAUR, ANDHPRADESH- 515201.RNI Regd No APTEL/26/A0016

## మంథని అభివృద్ధి పనులపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి



మంథని, అక్టోబర్ 13(ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్ ) : మంథని ప్రాంతంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం మంథనిలోని గోదావరి పుష్కర ఘాట్, హెలిప్యాడ్, సమీకృత డివిజన్ కార్యాలయాల భవనం, ప్రభుత్వ ఆసుపత్రి, మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం రామగిరి మండలం పన్నూరు క్రాస్‌రోడ్డు వద్ద జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. గోదావరి పుష్కర ఘాట్ వద్ద రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేసి మరో 10 రోజుల్లోగా కాంక్రీట్ పనులు ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. రోడ్డు నిర్మాణానికి సంబంధించిన డిజైన్లను నాలుగు రోజుల్లోగా ఖరారు చేయాలని ఆదేశించారు. అవసరమైన నిర్మాణ సామగ్రిని ముందుగానే సిద్ధం చేసుకోవడంతో పాటు రోడ్డు నిర్మాణానికి అడ్డుగా ఉన్న చెట్లు, పొదలను తొలగించే పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. పనుల పురోగతికి ఆటంకంగా ఉన్న సమస్యలను ఆర్డీవో వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని పుష్కర ఘాట్ వద్ద నాలుగు లేన్ల రహదారి విస్తరణ పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రహదారి మధ్యలో డివైడర్ ఏర్పాటు చేసి, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని తెలిపారు. పుష్కరాల సమయంలో భక్తులు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంథని--రామగుండం రహదారిపై ఉన్న హెలిప్యాడ్‌ను పుష్కరాల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేసి, అవసరమైన మరమ్మతులు చేపట్టాలని సూచించారు. మంథనిలో నూతనంగా నిర్మిస్తున్న 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన పనులను పరిశీలించిన కలెక్టర్, నిర్మాణాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని, నిర్మాణ నాణ్యత విషయంలో రాజీ పడవద్దని స్పష్టం చేశారు. సమీకృత డివిజన్ కార్యాలయాల భవన నిర్మాణాన్ని మార్చి 2027 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదనపు నిధులకు సంబంధించిన ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ గడువులోగా భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. మంథని మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, ఇప్పటికే అధిక శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన పనులను త్వరగా పూర్తి చేసి, మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించేందుకు వీలుగా భవనాన్ని సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఆర్అండ్‌బీ ఈఈ భావ్ సింగ్, ఆర్డీవో సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, వివిధ శాఖల అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 16న రైతులకు న్యాయ అవగాహన సదస్సు.. రైతుల హక్కులపై అవగాహన కల్పించడమే లక్ష్యం



కరీంనగర్ జిల్లా, చొప్పదండి, అక్టోబర్ 13 (ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్): చొప్పదండి మండల రైతులకు వివిధ చట్టాలు, రైతుల హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు ఈ నెల 16వ తేదీ శుక్రవారం ఉదయం 10:30 గంటలకు చొప్పదండి సింగిల్ విండో కార్యాలయంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఏవో అంజిత్ కుమార్ తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సదస్సులో వ్యవసాయానికి సంబంధించిన వివిధ చట్టాలు, రైతులకు చట్టపరంగా కల్పించిన హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వాటి ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించనున్నారు. రైతులు తమకు ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి చట్టపరంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలి, అందుబాటులో ఉన్న న్యాయ సేవలను ఎలా వినియోగించుకోవాలి అనే అంశాలపై తగిన సూచనలు, సలహాలు అందించనున్నారు. రైతులు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవడానికి ఇటువంటి సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. కావున చొప్పదండి మండలంలోని రైతులందరూ ఈ నెల 16న నిర్వహించే న్యాయ అవగాహన సదస్సుకు సకాలంలో హాజరై, కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏవో అంజిత్ కుమార్ కోరారు.

## రైతులకు అవగాహన కల్పించిన ఎల్‌ఎస్‌ఆర్ సీడ్స్




మంథని, అక్టోబర్ 13 (ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్ )మంథని మండలం విలోచవరం గ్రామంలో ఎల్ఎస్ఆర్ సీడ్స్ ఆధ్వర్యంలో "ఫిదా బీజీ-2" పత్తి రకం క్షేత్రస్థాయి ప్రదర్శన మంగళవారం నిర్వహించారు. గ్రామానికి చెందిన రైతు కోరవైన సమ్మయ్యకు చెందిన పత్తి చేనులో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సమ్మయ్య ఫిదా బీజీ-2 రకాన్ని సాగు చేయగా, పంట ఏపుగా పెరిగి అధిక దిగుబడిని ఇవ్వడం పట్ల చుట్టుపక్కల 8 గ్రామాల నుండి సుమారు 109 మంది రైతులు క్షేత్రాన్ని సందర్శించి సాగు విధానాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కంపెనీ ఆర్ఎస్ఎం నాంపల్లి తిరుపతి మాట్లాడుతూ.. "ఫిదా బీజీ-2 రకం బరువైన పెద్ద కాయలు, ఎక్కువ కొమ్మలతో అధిక దిగుబడిని ఇస్తుంది. చీడపీడలను తట్టుకునే సామర్థ్యం ఎక్కువగా ఉండి రైతులకు లాభదాయకంగా ఉంటుంది" అని వివరించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్స్ పవన్ సాయి ఫెర్టిలైజర్స్, డీలర్లు శ్రీ రామా ఫెర్టిలైజర్స్, మార్కండేయ ఫెర్టిలైజర్స్ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఎనర్జీ పంచాయతీలో కోనేరుపల్లికి జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం.. సర్పంచ్‌కు రూ.20 వేల నగదు బహుమతి



కరీంనగర్ జిల్లా, చొప్పదండి, అక్టోబర్ 13 (ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్): భారత ప్రభుత్వం చేపట్టిన గ్రీన్ ఎనర్జీ పంచాయతీ ప్రణాళికలో కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం కోనేరుపల్లి గ్రామం దేశవ్యాప్తంగా ద్వితీయ స్థానాన్ని సాధించి ప్రత్యేక గుర్తింపు పొందింది. జాతీయ స్థాయిలో గ్రామం రెండో స్థానంలో నిలవడంతో గ్రామ సర్పంచ్ కాసు వేణుగోపాల రాజుకు రూ.20 వేల నగదు బహుమతి లభించింది. ఈ విజయంతో కోనేరుపల్లి గ్రామం పేరు జాతీయ స్థాయిలో మార్మోగింది. క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రూపొందించిన 'సర్పంచ్ సంవాద్' యాప్ ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రణాళికలో భాగంగా గ్రామాల్లో గ్రీన్ ఎనర్జీ వినియోగం, పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన అభివృద్ధికి సంబంధించిన అంశాలకు ప్రాధాన్యత కల్పిస్తున్నారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగంపై అవగాహన పెంపొందించడంతో పాటు పర్యావరణహిత అభివృద్ధికి దోహదపడతాయి. ఈ నేపథ్యంలో కోనేరుపల్లి గ్రామం జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం సాధించడం ప్రాధాన్యత సంతరించుకుంది. గ్రామ సర్పంచ్ కాసు వేణుగోపాల రాజు జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతిని అందుకోవడం ఇది రెండోసారి కావడం విశేషం. వరుసగా గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో గుర్తింపు పొందడం గ్రామానికి ప్రత్యేకతను తీసుకొచ్చింది. జాతీయ స్థాయిలో మరోసారి ద్వితీయ బహుమతి సాధించడంతో కోనేరుపల్లి గ్రామ ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. గ్రామానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడంలో సర్పంచ్ కాసు వేణుగోపాల రాజు సాధించిన ఈ విజయాన్ని గ్రామస్థులు అభినందిస్తున్నారు. భవిష్యత్తులోనూ పర్యావరణ పరిరక్షణ, గ్రీన్ ఎనర్జీ వినియోగం, గ్రామాభివృద్ధి కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఈ విజయం ప్రోత్సాహకరంగా నిలుస్తుందని భావిస్తున్నారు.

## యాసంగి పంట వేయొద్దనడం రైతులను అవమానించడమే -- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



కరీంనగర్ జిల్లా, చొప్పదండి, అక్టోబర్ 13 (ఆర్టీఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్): రైతులు యాసంగి పంట వేయవద్దని మంత్రులు ప్రకటించడం శోచనీయమని, ఇది రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ విమర్శించారు. మంగళవారం బూరుగుపల్లిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టేలా ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని ఆరోపించారు. రైతులకు అవసరమైన సాగునీరు, విద్యుత్, ఇతర సౌకర్యాలను సమకూర్చాల్సిన ప్రభుత్వం, పంటలు వేయవద్దని సూచించడం బాధ్యతారాహిత్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైన ముందుచూపు, ప్రణాళిక లేకపోవడం వల్లే రైతులు విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా, రైతుబంధు పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించడంతోపాటు చెరువుల్లో నీటిని నిల్వ ఉంచి వ్యవసాయానికి ప్రాధాన్యత ఇచ్చామని గుర్తుచేశారు. రైతులు సంతోషంగా పంటలు సాగు చేసుకునే పరిస్థితులు అప్పట్లో ఉండేవని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి, పంటలు వేయవద్దంటూ ప్రకటనలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. రైతులకు సాగునీటి లభ్యత, విద్యుత్ సరఫరా, పెట్టుబడి సాయం వంటి అంశాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులను అయోమయానికి గురిచేసే ప్రకటనలు మానుకుని, వారి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సుంకె రవిశంకర్ కోరారు.

## అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి







పరిగి, నియోజకవర్గం, అక్టోబర్ 13,(ఆర్ టి ఐ ఎక్స్ ప్రెస్ ) న్యూస్ : పరిగి పట్టణంలోని అయోధ్య సేన, శివాజీ సేన మరియు గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన అమ్మవారి విగ్రహాల వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి, కౌన్సిలర్ ఆనెం ఆంజనేయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. పరిగి పట్టణంలో ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తి భావాన్ని, ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ పూజా కార్యక్రమం భక్తుల మధ్య ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని భక్తులు ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సోషల్ మీడియా ప్రతినిధి అనేం నర్సిములు పాల్గొన్నారు

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య.. రంగదామునిపల్లిలో విషాదం..

జగిత్యాల జిల్లా,గొల్లపల్లి, అక్టోబర్ 13, అర్ టి ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్:అప్పుల బాధ తాళలేక ఓ రైతు ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న తీవ్ర విషాద సంఘటన గొల్లపల్లి మండలం రంగదామునిపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రంగదామునిపల్లి గ్రామానికి చెందిన నర్రా రాజిరెడ్డి (55) అనే వ్యక్తి వృత్తిరీత్యా వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కొన్ని రోజులుగా తీవ్ర అప్పుల బాధతో సతమతమవుతున్న రాజిరెడ్డి తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని భార్య నర్రా మంగ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గొల్లపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

## ఘనంగా అమ్మవారి తులాభారం

### బెల్లము,నాణేలతో దాతలు, భక్తులందరిచే అమ్మవారికి తులాబరం



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 13 ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ మక్తల్ లో వెలిసిన శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దసరా శరన్నవరాత్రులు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా నేడు వాసవి మాత శ్రీ లలితాదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చింది. ఉదయం అభిషేకము, కలశ పూజ, అలాగే సాయంత్రం బతకమ్మ సామూహిక కుంకుమార్చన, శేష వాహనంలో



అమ్మవారి ఊరేగింపు అనంతరం అమ్మవారికి తులాభారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా బెల్లము, నాణ్యాలతో దాతలు మరియు వచ్చిన భక్తులు, దంపతులు పురుషులు, చిన్నారులు అమ్మవారికి తులాబారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, మహిళా సంఘం,యువజన సంఘము,వాసవి క్లబ్, వనిత క్లబ్ సభ్యులు,దాతలు పురుషులు,మహిళలు, చిన్నారులు, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిలో దుర్గమ్మను దర్శించుకున్న సీఎం విజయ్

విజయవాడ: తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ మంగళవారం సాయంత్రం 4.30 గంటలకు ఇంద్రకీలాద్రిలో అమ్మవారిని దర్శించుకున్నారు. అంతకుముందు విజయ్‌కు ఆలయ మర్యాదలతో దేవాదాయ శాఖ అధికారులు, దుర్గగుడి అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. దుర్గమ్మ సన్నిధిలో విజయ్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రిగా విజయ్ బాధ్యతలు స్వీకరించాక ఆయన ఆంధ్రప్రదేశ్‌కు రావడం ఇదే మొదటిసారి. కాగా, విజయ్ చెన్నై నుంచి విమానంలో గన్నవరం ఎయిర్‌పోర్టుకి చేరుకున్నారు. అక్కడి నుంచి విజయ్ నేరుగా ఇంద్రకీలాద్రి చేరుకున్నారు. విజయ్ పున్నమి ఘాట్‌లో జరుగుతున్న విజయవాడ ఉత్సవ్ 2.0లోనూ పాల్గొననున్నారు. మంగళవారం రాత్రి 9 గంటలకు ఆయన చెన్నై వెళ్తారు.

## పిటిషన్ వేయడం కూడా రాదా? రాహుల్‌పై విమర్శలు

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టులో సరిగ్గా పిటిషన్ వేయడం సైతం లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి రావడం లేదని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ విమర్శించారు. నిన్న ఎస్ఐఆర్‌పై విపక్షాలు వేసిన పిటిషన్‌లో 14 లోపాలు రిజిస్ట్రీ గుర్తించిందన్నారు. మంగళవారం ఢిల్లీలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. ఈసీకి వ్యతిరేకంగా సరైన ఆధారాలుంటే కోర్టుకు ఎందుకు సమర్పించలేదన్నారు. మీరు గెలిచిన రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ సక్రమమా ఓడిన చోట అక్రమమా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ దేశంలో అరాచకం సృష్టించాలని చూస్తున్నారు. అసత్యాలతో రాజకీయం చేసే యత్నం చేస్తున్నారన్నారని పీయూష్ గోయల్ విమర్శించారు. కాగా ఢిల్లీలో ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, సర్‌కు వ్యతిరేకంగా జరిగిన నిరసనలపై దాఖలైన పిటిషన్ల విచారణ వాయిదా పడింది. ఈ నిరసనల సందర్భంగా పోలీసుల చర్యలు, రాజకీయ నాయకులు, న్యాయవాదులు, జర్నలిస్టుల నిర్బంధం, ప్రజా రవాణాపై ఆంక్షలు తదితర అంశాలపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై స్పందన తెలియజేస్తూ నివేదికలు, కౌంటర్లు దాఖలు చేసేందుకు కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా గడువు కోరింది. అయితే అందుకు న్యాయస్థానం అంగీకరించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం మంగళవారం ఈ పిటిషన్లను విచారించాల్సి ఉంది. అయితే జస్టిస్ మోహన అనారోగ్యానికి గురికావడంతో విచారణను అక్టోబర్ 15కు వాయిదా వేయాలని సీజేఐ బెంచ్ భావించింది. ఈ లోపు కేంద్రం గడువు కోరడంతో.. వాయిదాకు ఇరుపక్షాల న్యాయవాదులు అభ్యంతరం వ్యక్తం చేయలేదు.

## అక్టోబర్ 17 వరకు సౌదీకి ఇండిగో విమానాలు రద్దు

రియాద్: సౌదీ అరేబియాలో మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో విమానయాన సంస్థ ఇండిగో కీలక నిర్ణయం తీసుకుంది. రియాద్, జెడ్డా, దమ్మామ్, మదీనా నగరాలకు వెళ్లే విమానాలను, అక్కడి నుంచి వచ్చే అన్ని విమానాలను కూడా అక్టోబర్ 17 వరకు రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. "ప్రయాణికులు విమానాశ్రయానికి బయలుదేరే ముందు ఇండిగో వెబ్‌సైట్‌లో తమ విమాన సర్వీసుల స్థితిని తనిఖీ చేసుకోవాలని సూచించింది. బుకింగ్ సమయంలో అందించిన సంప్రదింపు వివరాలకు ఎప్పటికప్పుడు సమాచారం పంపిస్తున్నట్లు సంస్థ తెలిపింది. ప్రయాణికులకు ఏవైనా సందేహాలు ఉంటే సహాయం చేయడానికి మా సహాయక బృందాలు అందుబాటులో ఉంటాయి," అని ఇండిగో తెలిపింది. "మీ భద్రత, క్షేమమే మాకు అత్యంత ప్రాధాన్యత. సురక్షితమైన కార్యకలాపాలను నిర్వహించడానికి మేము సంబంధిత అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటున్నాము," అని ఇండిగో తన ప్రకటనలో పేర్కొంది. సోమవారం రాత్రి, రియాద్ వైపు హౌతీలు ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణిని తాము అడ్డుకుని ధ్వంసం చేశామని సౌదీ అరేబియా ప్రకటించిన కొద్దిసేపటికే, తాము బాలిస్టిక్ క్షిపణితో విమానాశ్రయంపై దాడి చేశామని హౌతీలు తెలిపారు. యెమెన్‌కు చెందిన హౌతీ తిరుగుబాటుదారుల దాడుల నేపథ్యంలో రియాద్‌లోని కింగ్ ఖాలిద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని కూడా అధికారులు శనివారం వరకు మూసివేశారు. విమానాశ్రయ సౌకర్యాల భద్రతను నిర్ధారించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సౌదీ పౌర విమానయాన సంస్థ వెల్లడించింది.౨

## జంతర్ మంతర్ క్లోజ్.. సుప్రీంలో సవాల్

ఢిల్లీ : ఢిల్లీ జంతర్ మంతర్ వేదికగా ఆందోళనల రద్దును సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. జంతర్ మంతర్‌ను నిరసన స్థలంగా డీనోటిఫై చేస్తూ ఢిల్లీ పోలీసుల నిర్ణయాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ వేశారు. అక్టోబర్ 11న ఢిల్లీ పోలీస్ కమిషనర్ అనురాగ్ కుమార్ జారీ చేసిన స్టాండింగ్ ఆర్డర్‌పై అభ్యంతరం వ్యక్తమవుతోంది. జంతర్ మంతర్ స్థానంలో మూడు కొత్త నిరసన వేదికలను ఢిల్లీ పోలీసులు ప్రకటించారు. రాంలీలా మైదాన్, బురారీ మైదాన్, తూర్పు ఢిల్లీలోని సీబీడీ గ్రౌండ్‌ను నిరసన స్థలాలుగా గుర్తించారు. ఎన్నికల సంఘం, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా నిరసనల నేపథ్యంలో పోలీసులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీలో నిరసనలపై పోలీసుల అణచివేత చర్యల మధ్య కొత్త నిరసన వేదికలపై వివాదం నెలకొంది. గతంలో జంతర్ మంతర్‌ను నిరసనల వేదికగా సుప్రీంకోర్టు గుర్తించిన విషయాన్ని పిటిషన్‌లో ప్రస్తావించారు. నిరసనలకు అనువైన స్థలం కాదంటూ గతంలో రాంలీలా మైదాన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. కొత్తగా గుర్తించిన నిరసన స్థలాలు ఢిల్లీ చెత్త డంపింగ్ యార్డులకు సమీపంలో ఉన్నాయంటూ అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఢిల్లీలో నిరసనలపై దాఖలైన పెండింగ్ పిటిషన్‌లో భాగంగా సుప్రీంకోర్టును పిటిషనర్ ఆశ్రయించారు. పిటిషనర్ తరఫున మాజీ ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ముక్తా గుప్తా వాదనలు వినిపించే అవకాశం ఉంది.

## 4 రోజులపాటు ఏపీకి వర్ష సూచన

విశాఖపట్నం: బంగాళాఖాతంలో మంగళువారం అల్ప పీడనం ఏర్పడే అవకాశం ఉందని, దాని ప్రభావంతో వచ్చే 4 రోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే సూచునలు ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో ద్రోణి ప్రభావంతో కోస్తా అంతటా 15వ తేదీ నుంచి భారీ వర్షాలు ఉండే అవకాశం ఉంది. గంటకు 30 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. బుధవారం కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది.

## పవన్ కల్యాణ్‌తో కూటమి నేతల భేటీ స్థానిక ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై సుదీర్ఘ చర్చలు!

**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి అధికార కూటమి పార్టీలు కసరత్తును వేగవంతం చేశాయి. ఎన్నికల్లో పొత్తులో భాగంగా స్థానాల సర్దుబాటు, అభ్యర్థుల ఎంపికపై ఎన్డీయే (ఒణూ-ఝఱుంవఱు-దీజూ) కూటమిలో కీలక చర్చలు సాగుతున్నాయి. ఇందులో భాగంగా జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో తెలుగుదేశం పార్టీకి చెందిన ముఖ్య నాయకులు సమావేశమయ్యారు. మంగళవారం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నివాసంలో జరిగిన ఈ కీలక సమావేశంలో టీడీపీ, జనసేన అగ్రనేతలు పాల్గొన్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, కీలక నేతలు వంశీ కృష్ణ, చిల్లపల్లి శ్రీనివాస్ తదితరులు. సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ముఖ్యనేతల మధ్య ప్రాథమిక చర్చలు జరిగాయి. ఏయే జిల్లాలు, నియోజకవర్గాల్లో ఏ పార్టీ తరఫున బలమైన అభ్యర్థులను బరిలోకి దించాలనే అంశంపై సీఎం చంద్రబాబు ప్రాథమిక మార్గదర్శకాలు ఖరారు చేశారు. సీఎం చర్చల అనంతరం, తాజాగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమక్షంలో నేతలు సమావేశమై సీట్ల ప్రతిపాదనలు, క్షేత్రస్థాయి సమీకరణాలు, గెలుపు అవకాశాలపై సుదీర్ఘంగా చర్చిస్తున్నారు. స్థానిక సంస్థల్లో ఇరు పార్టీల మధ్య ఎలాంటి ఘర్షణ వాతావరణం లేకుండా సమన్వయంతో పోటీ చేసి విజయం సాధించడమే లక్ష్యంగా ప్రణాళికలు రచిస్తున్నారు.

## ఇండీ కూటమి నేతలకు రాహుల్ గాంధీ "టీ" పార్టీ..

**న్యూఢిల్లీ,:** ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఇండీ కూటమి నేతలతో కలిసి సుప్రీంకోర్టుకు సోమవారం మార్చ్ నిర్వహించారు. సీఈసీని తొలగించడంతో పాటు ఈసీ నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ రద్దు చేయాలని పిటిషన్ దాఖలు చేశారు. ఈ హై ఓల్టేజ్ ధర్నా తర్వాతి రోజు మంగళవారం రాహుల్ గాంధీ తన నివాసంలో ప్రతిపక్ష నేతలు, విద్యార్థి సంఘాలు, పౌర సమాజంలోని ప్రతినిధులతో సమావేశమయ్యారు. వీరందరితో "టీ పార్టీ" ఏర్పాటు చేశారు. రాహుల్ గాంధీ ఢిల్లీలోని సునెహ్రా బాగ్‌రోడ్‌లోని తన నివాసంలో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రతిపక్షాలతో పాటు విద్యార్థి సంఘాలను కలుపుకుని ఉద్యమాన్ని కొనసాగించాలని భావిస్తున్నట్లు రాహుల్ గాంధీ ఎక్స్ లో పోస్ట్ చేశారు. "ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు జరుగుతున్న ఈ ప్రజా ఉద్యమంలో మనమంతా కలిసే ఉన్నాం. ఈ ఉద్యమం నిరంతరం కొనసాగుతుంది" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. సుప్రీంకోర్టుకు సోమవారం జరిగిన మార్చ్‌లో రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీతో పాటు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు మమతా బెనర్జీ, ఆర్జేడీ వర్కింగ్ ప్రెసిడెంట్ తేజస్వి యాదవ్, సీపీఐకి చెందిన డి. రాజా, సీపీఐ(ఎం)కి చెందిన ఎం.ఏ. బేబీ, ఎన్‌సిపి-ఎస్‌పికి నుంచి సుప్రియా సూలేలతో పాటు విద్యార్థి నేత నేహా బోరా పాల్గొన్నారు.